


# ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక





ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:253 గురువారం, 6-11-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


# ఏపీలో రిజిస్ట్రార్ ఆఫీసులపై ఏసీబీ భారీ దాడులు

## -ఒకేసారి 120 చోట్ల..!

**అమరావతి, నవంబర్ 5 (లక్ష్యం ప్రధానప్రతినిధి) :** ఏపీలో అవినీతి కేంద్రాలుగా మారిన సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల విషయంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ప్రభుత్వం అవినీతి నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్నా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మాత్రం పరిస్థితి మారడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవాళ రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ విరుచుకుపడుతోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఏకంగా 120 ఆఫీసులపై ఏకకాలంలో దాడులు జరుపుతోంది. రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) అధికారులు ఇవాళ ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లా ఒంగోలు, విజయనగరం జిల్లా భోగాపురం, సత్యసాయి జిల్లా చిలమత్తూరు, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటతో పాటు పలు చోట్ల ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. ఆయా కార్యాలయాల్లో రికార్డుల్ని అధికారులు తనిఖీ చేస్తున్నారు. రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భారీ ఎత్తున లావాదేవీలు జరుగుతున్నా రికార్డుల్లోకి రావడం లేదనే ఫిర్యాదులు ఎప్పటి నుంచో ఉన్నాయి. పలు చోట్ల డబ్బు కోసం రికార్డుల్ని మార్చేస్తున్న ఘటనలపైనా ఫిర్యాదులు అందుతున్నాయి. వీటిపై స్థానిక అధికారుల నుంచి రాష్ట్రస్థాయి వరకూ పలు చోట్ల అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఏసీబీ దాడులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు పలు చోట్ల దాడులు జరిపి కీలక డాక్యుమెంట్లను సైతం స్వాధీనం చేసుకుంటున్నట్లు సమాచారం.

# ఏపీకి రండి..పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి



- లండన్ లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)-2025 ప్రదర్శన వేదికగా ఇన్వెస్టర్లను ఆహ్వానించిన మంత్రి కందుల దుర్గేష్
- ఏపీ టూరిజం సెక్టార్ లో పెట్టుబడులు పెడితే భరోసా కల్పించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వాని సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తామని ఇన్వెస్టర్లకు

# ఆనాడు బీసీలు గుర్తుకు రాలేదా...?

- జగన్ పై మంత్రి సవిత ఫైర్
- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన ఘనత నీదే
- ఇదేమిటని ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టులకు పాల్పడలేదా..?
- కల్తీ మద్యం వెనుక ఉన్నది జోగి రమేష్
- ఈ మాటన్నది ఏ1 జనార్దనావు
- బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు




# ‘శ్రవణం’ను పరిశీలించిన టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్







**తిరుమల, నవంబర్ 5 (లక్ష్యం ప్రతినిధి) :** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర శ్రవణం సంస్థను టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం పరిశీలించారు. ముందుగా శ్రవణంకు ఈవో చేరుకోగానే టిటిడి డిఈవో వెంకట సునీల్, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, శ్రవణం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, వినికిడి లోపంగల పిల్లలకు ఆధునిక పద్ధతుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముందుగా పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. సమయానికి పాలు, బిస్కెట్లు, టిఫిన్, అన్నం అందుతుందా, తాగునీరు, శిక్షణ ఎలా ఉంది, శిక్షణలో పురోగతి ఉందా, శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయని పిల్లల తల్లులను అడిగి తెలుసుకున్నారు. గంగాధర నెల్లూరు, పుంగనూరు, గుంటూరు, విశాఖ, అనంతపురం, చిత్తూరు తదితర ప్రాంతాల పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. శ్రవణంలో చేరాక పిల్లల మాటల ఉచ్చరణ, మాటలను అర్థం చేసుకునే సామర్థ్యంలో పురోగతి ఉందా అని తెలుసుకున్నారు. తరగతి గదులలో ఆధునిక వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డే స్కాలర్ పిల్లలకు మధ్యాహ్న భోజనం సదుపాయం, శిక్షణ పూర్తి అయ్యాక ఆధునిక వినికిడి పరికరాలు అందించే అంశం, మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్ధతులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్, పాఠ్యాంశాలు తదితర అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక తయారు చేయాలని డిఈవో టి. వెంకట సునీల్ ను ఆదేశించారు. తరగతి గదులు బాగా పాత పడ్డాయని, లైటింగ్, బోధనా పరికరాలు ఉంచేందుకు అవసరమైన ఇంజనీరింగ్ పనులు చేపట్టాలన్నారు. ఏడాది, ఏడాదిన్నర, రెండేళ్లు, మూడేళ్ల పిల్లలకు బోధిస్తున్న పద్ధతులను దగ్గరుండి పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆడియో, వీడియో, ఆట, పాటల ద్వారా పిల్లలు సులువుగా గ్రహించగలుతారని, సరళమైన పద్ధతుల ద్వారా పిల్లలకు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జీ. భానుప్రకాష్ రెడ్డి, ఈఈ జగన్మోహన్ రెడ్డి, డిఈ శ్రీమతి సరస్వతి, శ్రవణం ప్రాజెక్ట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం





- రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్ ల పునరుద్ధరణ
- నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు
- అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం
- మొంథా తుపానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో నివేదిక
- తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం

**అమరావతి, నవంబర్ 5 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని ఎదురుమొండి దీవులవాసుల చిరకాల కల ఏటిమొగ, ఎదురుమొండి హై లెవల్ వంతెన నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోపాటు సాస్కీ పథకం నుంచి నిధులు సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్ ల పునరుద్ధరణకు తక్షణం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవనిగడ్డ ప్రాంతంలో ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్యకు పరిష్కారం చూపుతానని చెప్పారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయిన

# రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలి

## -రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారది

- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి



నూజివీడు, నవంబరు 5 (లక్ష్యం ప్రతినిధి) : శ్రీ శ్రీ శ్రీ భద్రకాళీ సమేత వీర భద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా నుజువీడు మండలం సుంకొల్లు గ్రామంలో వెంచివున్న వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న మంత్రివర్యులకు వేదపండితులు మేళ తాళలతో వేద వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన పండితులు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రిను ఘనంగా సత్కరించిన పండితులు..

### ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో

# గ్రీవెన్స్ నిర్వహించాలి



- ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- క్రమశిక్షణతో పని చేయండి. 15వ తేదీ లోపు గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి కావాలి

# మంచి చేసే కూటమి

## ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.



# పీఎంజేవీకే పనుల కోసం

## రూ.203.69 కోట్లు విడుదల



# రైతుల ధాన్యం

## కొనుగోలు చేస్తాం



- అన్ని విధాల ఆదుకుంటాం
- సివిల్ సప్లై ఎండి ఢిల్లీ రావు రైతు నేతలకు హామీ

**విజయవాడ: (లక్ష్యం ప్రతినిధి)**

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, పంట నష్టపరిహారం కూడా చెల్లిస్తామని ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ ఎండి ఢిల్లీ రావు రైతు సంఘాల నేతలకు హామీ ఇచ్చారు. బుధవారం బందర్ రోడ్ లోని కానూరు పరిధిలో ఉన్న ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ ఎండి ఢిల్లీ రావుని, మాజీ మంత్రి, ఏపీ ఎస్ కెయం కన్వీనర్ వడ్డే శోభనాటేశ్వరరావు, ఏపీ రైతు సంఘాల రాష్ట్ర నేతలు కెవివి ప్రసాద్, వై కేశవరావు, పి జమలయ్య, ఎం హరిబాబు, యం. యలమందరావు, యు.వీరబాబు, యం.ప్రసాద్ బాబు, కె.శ్రీనివాస రావు కలిసి డిమాండ్ లతో కూడిన వినతిపత్రం

# దుబాయ్ లో

## మూడో రోజు కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

**దుబాయ్...**

- రాష్ట్రానికి పెట్టుబడుల సాధనకు మూడు రోజులుగా దుబాయ్ లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ బృందం
- దుబాయి లోని షార్జా ఛాంబర్ లో బీఆ(ఫెసిలిటీ కంపెనీ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి నారాయణ
-వేస్ట్ మేనేజ్మెంట్,రికవరీ ప్లాంట్ లు,వైద్య రంగంలో ప్రపంచ - ప్రసిద్ధి పొందిన బీఆ(%దీజుజూాఎ%)ఫెసిలిటీ సంస్థ
- యూఏఈ లోని మునిసిపాలిటీల్లో వేస్ట్ కలెక్షన్,మేనేజ్మెంట్ పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన సంస్థ ప్రతినిధులు
- ఆంధ్ర ప్రదేశ్ లోని మునిసిపాలిటీలను చెత్త రహితంగా మార్చేలా ముందుకెళ్తున్నట్లు తెలిపిన మంత్రి నారాయణ
- రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరిన మంత్రి నారాయణ

# ఆర్టిసి పురోగాభివృద్ధికి కృషి

## : చైర్మన్ కొనకళ్ల

- ప్రయానికులకు మరిన్ని సౌకర్యాల కల్పన
- విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఆర్టీసీ సేవలపై సమీక్ష సమావేశం..
- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన పాలక మండలి సమావేశానికి హాజరైన ఆర్టీసీ – ఎండీ, ఆర్టీసీ జోనల్ చైర్మన్లు, బోర్డు డైరెక్టర్లు..
- కీలక అంశాలపై చర్చలు..
- వివిధ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాల వినతి..

విజయవాడ, నవంబర్ 5 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : ఆర్టీసీ సేవల విస్తరణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందింపు, ఉద్యోగుల సంక్షేమం, ఆదాయ మార్గాల పెంపు తదితర అంశాలపై బుధవారం విజయవాడ ఆర్టీసీ హౌస్ (ప్రధాన కార్యాలయంలో) ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, కృష్ణ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు రెడ్డి అప్పల నాయుడు (విజయవాడ జోన్), సురేష్ రెడ్డి (నెల్లూరు జోన్), దొన్ను దొర (విజయనగరం జోన్), పూల నాగరాజు (కడప జోన్), ఆర్టీసీ డైరెక్టర్లు జె. నివాస్, మీనా ముకేష్ కుమార్, జి.వి. రవివర్మ, ఎన్.సుధాకర్ రావు, టి.సూర్య కిరణ్, డా.దేవేంద్ర సింగ్, మీనా రామరాజు, లక్ష్మీ నారాయణ మిశ్రా, భాను ప్రతాప్ సింగ్ భదోరియా తదితరులు పాల్గొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీనీ ఆర్థికంగా సమర్థవంతంగా మారుస్తూ, సామాన్య ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. గత ప్రభుత్వంలో పాలక మండలి తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలో తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యక్రమాలపై బోర్డు సమావేశంలో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గత ఏడాది ఆర్టీసీ బోర్డు ఏర్పాటైన క్రమంలోనే 2 వ సమావేశం గురువారం నిర్వహించామని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు..

# రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలి

## -రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారది



(మొదటిపేజీ తరువాయి )

అనంతరం మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల ందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని, స్వామి వారి దయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రివర్యులు అన్నారు. పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని పేర్కొన్నారు. స్వామి వారి దయ రాష్ట్రం పై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలన్నారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజానీకం అంతా పాడి, పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కల్యాణ మహోత్సవ ఉత్సవాలు కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎ.రవికుమార్, పి. రంగారావు, పి.విజయ కుమార్, రంగారావు, లోకేష్, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి )

అందజేశారు. ఈ మేరకు ఎండి పలు డిమాండ్లపై హామీ ఇచ్చారు. రైతులకు ఏ కష్టం రాకుండా చూస్తామని, సమస్యలు నెరవేరుస్తామని తెలిపారు. ధ్యానం తేమ శాతం 17% శాతం అధికంగా ఉన్నా కూడా కొనుగోలు చేస్తామన్నారు. భారీ తుఫానుకు పంట నష్ట పరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను రైతులకు నేరుగా తమ బ్యాంక్ ఖాతాల ద్వారా అందజేస్తామన్నారు.

# పీఎంజేవీకే పనుల కోసం రూ.203.69 కోట్లు విడుదల

**– రాష్ట్రంలో మైనారిటీల వికాసానికి "జన్ వికాస్" ద్వారా విస్తృత మౌలిక వసతులు – చంద్రబాబు నాయకత్వంలో కేంద్ర పథకాల సమర్ధ వినియోగం – రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

(మొదటిపేజీ తరువాయి )

**అమరావతి నవంబరు 5 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస కార్యక్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పాటు, తదితర వాటి పూర్తికి రూ. 203.69 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివృద్ధి, సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతృత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025-2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడం తో విస్తృత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

## ఈనెల 8, 9 తేదీల్లో

# తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పవన్ కళ్యాణ్ పర్యటన

**అమరావతి, నవంబర్ 5 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజులపాటు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పర్యటిస్తారు. ఈ నెల 8వ తేదీ తిరుపతి జిల్లా పరిధిలోని ఎర్రచందనం డిపోని సందర్శిస్తారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఎర్రచందనం అక్రమ రవాణా, స్మగ్లింగ్ నిరోధంపై టాస్క్ ఫోర్స్, అటవీ శాఖ అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 9వ తేదీ పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపును సందర్శిస్తారు. కుంకీ ఏనుగుల సంరక్షణతోపాటు %-% ఏనుగులు, మనుషుల మధ్య సంఘర్షణ నియంత్రణకు అనుసరిస్తున్న నూతన సాంకేతిక విధానాలను పరిశీలిస్తారు.

# ఏపీకి రండి..పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

(మొదటిపేజీ తరువాయి )

నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పిలుపుఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ఎగ్జిబిషన్ చక్కని వేదికగా ఉపయోగపడిందని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్అమరావతి, నవంబర్ 5 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ఎగ్జిబిషన్ చక్కని వేదికగా దోహదపడిందని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను సాదరంగా ఆహ్వానించారు. రెండో రోజు లండన్ పర్యటనలో భాగంగా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 లో పాల్గొన్న మంత్రి దుర్గేష్ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ నే ఎందుకు ఎంచుకోవాలి, ఏపీకి ఉన్న ప్రత్యేకతలేమిటి, ఏపీలో పెట్టుబడులు పెడితే ఎన్డీయే ప్రభుత్వం కల్పించే రాయితీలు ఏమిటి అన్న విషయాలను అక్కడికి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకున్నారు. అదే విధంగా ఏపీ స్టాల్ ద్వారా పర్యాటక రంగంలో అమలు చేస్తున్న నూతన పర్యాటక పాలసీ విధానాలను, పర్యాటక హోదా కల్పన తదితర అంశాలను కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా ఏపీకి వచ్చి పర్యాటక ప్రదేశాలను చూడండి అని, రాష్ట్ర సహజ సౌందర్యాలను ఆస్వాదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ సహకారంతో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ ఇండస్ కంపెనీకి చెందిన యూకే లీడింగ్ ఏషియా ట్రావెల్ స్పెషలిస్ట్ హరి దగ్గుబాటి, ఏకే ట్రావెల్ ఏజెన్సీ ఫౌండర్ ఆంథోని కింగ్స్లే, యూరోప్, నార్త్ ఆఫ్రికాకు చెందిన సీఎంసీవో సంస్థ మైస్ స్పెషలిస్ట్ క్రిస్ ఫోర్డ్, తమిళనాడు టూరిజం బోర్డు డైరెక్టర్ జెక్కు కురియన్ కురియాకోస్ తదితర ప్రతినిధులతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లికా రేడియో ఛానల్ ప్రజెంటర్ రూబిరాజ, ట్రావెల్ అండ్ టూర్ వరల్డ్ ఆన్ లైన్ ట్రావెల్ పబ్లికేషన్ ఎడిటర్ లకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అనేక మంది అంతర్జాతీయ మీడియా ప్రతినిధుల ద్వారా ఏపీ పర్యాటక వాణిని వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగంలో అమలు చేస్తున్న విధి విధానాలను వెల్లడించి పలువురు ఇన్వెస్టర్లను ఆకర్షించేందుకు డబ్ల్యూటీఎం సరైన వేదికగా భావిస్తున్నామన్నారు.

# ఆనాడు బీసీలు గుర్తుకు రాలేదా...?

(మొదటిపేజీ తరువాయి )

- టీడీపీతోనే బీసీల అభ్యున్నతి - రూ.1000 కోట్లతో ఆదరణ 3.0
-చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేస్తాం : మంత్రి సవిత
- ముగిసిన వివిధ బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్

**విజయవాడ, నవంబర్ 5 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)** :'కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ అరెస్టయినప్పుడు బీసీలు గుర్తుకొచ్చారా.. మీ పాలనలో వెనుకబడిన తరగతులపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేసినప్పుడు ఏమైంది నీ మొసలి కన్నీరు..? ' అంటూ జగన్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రశ్నించారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, అయిదేళ్ల పాటు అన్ని విధాలా వెనుబడిన వర్గాలను అణగదొక్కిన ప్రబుద్ధుడు జగన్ అని మండిపడ్డారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తోందని, దీనిలో భాగంగానే రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ పథకం కింద కుల, చేతివృత్తులవారికి ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో నిర్వహిస్తున్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్ ముగింపు సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆది నుంచి బీసీల సంక్షేమానికి టీడీపీ ఆవిరళ కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు బీసీల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోగాని, విభజిత ఏపీలో గాని ఎన్నడూ లేనివిధంగా బీసీల అభ్యున్నతికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రూ.47,456 కోట్లు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు రెడ్డి అనంతకుమారి, వీరంకి వెంకటగురుమూర్తి సహా 17 మంది చైర్మన్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి పురోగాభివృద్ధికి కృషి

## : చైర్మన్ కొనకళ్ల

(మొదటిపేజీ తరువాయి )

**విద్యుత్ బస్సులపై చర్చ..**

రాష్ట్రంలో ఇకపై విద్యుత్ బస్సులే నడపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే అంశాన్ని పలుమార్లు అధికారుల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటికిప్పుడు ఆర్టీసీ లో విద్యుత్ బబ్బులు నడపడం సాధ్యం కాదనే అభిప్రాయం ఉద్యోగుల నుండి వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యతలు, బస్సుల్లో ఉద్యోగులు ఆర్టీసీ నుండి ఉండాలని డిమాండ్ నెలకొంది. ఉచిత విద్యుత్ బస్సు పథకం అమలుకు ఉద్యోగ నియామకాలు చేపడితేనే సాధ్యమవుతుందన్నారు. దీని పైన బోర్డు సమావేశంలో చర్చించి ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నాము.. ఆర్టీసీ లో విద్యుత్ బస్సుల నిర్వహణకు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు ఆర్టీసీ స్థలాలను, మరోవైపు పీపీపీ విధానంలో ఆర్టీసీ స్థలాలను అభివృద్ధి చేయడం, బస్టాండ్ల అభివృద్ధి, బస్ స్టేషన్ ల నిర్వహణ వంటి పలు అంశాలపై చర్చించారు..

**గత బోర్డు నిర్ణయాలపై సమీక్ష..**

గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ పాలకమండలి తీసుకునే నిర్ణయాలను సమీక్షించారు.. గత పాలక మండలి అద్దెబస్సుల వ్యవహారంలో ఇష్టం వచ్చినట్లుగా నిర్ణయాలు తీసుకున్నారు.. అద్దె బస్సుల లీజు పరిమితులను నిబంధనలకు విరుద్ధంగా పెంచడంతో పాటు యజమానులకు లబ్ది చేకూరేలా తీసుకున్న నిర్ణయాలతో ఆర్టీసీకి నష్టం చేకూరింది.. సుమారు 200 బస్సుల యజమానులకు లబ్ది చేకూరిందనేది ప్రస్తుత పాలకమండలి అభిప్రాయంగా ఉంది. వీటిపైన సమీక్షించారు. వాస్తవాలను నిర్ధారించడంతో పాటు చర్చల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నారు అని తెలిపారు.

**ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు..**

ఆర్టీసీలోని వివిధ కేటగిరీలో ఉన్న 9 వేల పైచిలుకు ఖాళీలను భర్తీ చేసేలా పాలక మండలి ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నారు. ఆర్టీసీ లో నిలిపేసిన కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ లో ఆర్టీసీ కార్మికులకు వచ్చే పెన్షన్ వల్ల బయట పెన్షన్ రావడం లేదు. దీని మీద కూడా ప్రభుత్వానికి సిఫారసు చేశాము. ఆర్టీసీ కీ కొత్త భవనాలు ఏర్పాటుకు బోర్డు ఆమోదం తెలిపింది. విజిలెన్స్ అనేది ఆర్టీసీ లో చాలా అవసరం. భవిష్యత్తులో కార్గో ఆర్టీసీ లో కీలకం కానున్నాయి. ఆర్టీసీ క్రమశిక్షణతో నడుస్తున్నాయి. ఆర్టీసీ లో ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది. ప్రధానంగా కార్మికుల సమస్యలు తీసుకున్నాము. ఆర్టీసీ లో అపరిమిత వైద్యం కొనసాగాలి. ఆర్టీసీలో ఉద్యోగుల విలీనానికి ముందున్నది అపరిమిత వైద్య సదుపాయం. రిఫరల్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కోరింది.. చైర్మన్, వైస్ చైర్మన్, జోనల్ చైర్మన్లతో పాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బృందం వినతి పత్రం అందజేసింది.. ఎస్.ఆర్, బీ.ఎస్, ఎస్.బీ.టి బకాయిల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రత తదితర 22 సమస్యలపై వినతిపత్రం అందజేశారు..

**విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు కీలక అంశాలు టేబుల్ అజెండా**

ఏలూరు జిల్లాలోని చింతలపూడి పట్టణంలో నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సు డిపోను నిర్మించాలి. ఈ విషయంలో స్థానిక ప్రజల నుండి, వివిధ ప్రజాప్రతినిధుల నుండి అనేక వినతులు వస్తున్నాయి. నూతన బస్సు డిపో నిమిత్తం కావలసిన స్థలాన్ని చింతలపూడి ఎమ్మెల్యే కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇక్కడ బస్సు డిపో నిర్మాణం అనేది ఇక్కడి ప్రజల అవసరాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మరియు స్థానిక ప్రజలకు ఉపాధి, ఉద్యోగ, అవకాశాలు ఆర్టీసీ ద్వారా కల్పించుటకు అవకాశం ఉంటుంది. ఇబ్రహీంపట్నంలో ఆర్టీసీ డిపో లెవెల్ డౌన్ లో ఉన్నందున ఆ యొక్క డిపో లెవల్ ను పైకి పెంచుటకు తగిన అనుమతులను తగు అధికారులకు తెలియపరిచారు. అలాగే విజయవాడ నుండి విశాఖపట్నం వెళ్ళు ప్రతి ఒక్క బస్సు కూడా ఏలూరు కొత్త బస్టాండ్ లోకి వచ్చి వెళ్లే లాగా చూడాలని విన్నవించిన ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు ఆమోదించాలని కోరారు..

## కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో

# దీవుల్లోని గ్రామాలు అనుసంధానం

(మొదటిపేజీ తరువాయి )

అభివృద్ధి పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంపైనా ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా తీర ప్రాంత గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత వారం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సమయంలో నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్న విషయం నా దృష్టికి వచ్చింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఒక్క కృష్ణా జిల్లాలోనే 60 వేల మందికి పైగా సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. నమోదు చేసుకోని కౌలు రైతుల సంఖ్య కూడా ఉంటుంది. నష్టపోయిన ప్రతి కౌలు రైతుని గుర్తించి వారికి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఖరీదు రూ.50 కోట్లు అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంతంలో కాలువలను సముద్రానికి అనుసంధానిస్తూ నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పని చేయకపోవడం కారణంగా నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో సుమారు 5 వేల ఎకరాలు ముంపుకు గురవుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇవి పూర్తిగా పని చేయకుండాపోయాయి. గ్రీజ్ పెట్టడం వంటి కనీస నిర్వహణ పనులకు కూడా నోచుకోలేదు. ఫలితంగా అవుట్ ఫాల్ స్లూయిజ్ లు మొరాయించడం వల్ల సముద్రం పోటెత్తిన ప్రతిసారి ఉప్పు నీరు తమ పొలాలను ముంచెత్తుతుందని తమ సమస్యకు పరిష్కారం చూపమని దివిసీమ రైతులు కోరుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లను పునరుద్ధరించేందుకు రూ.50 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జాతీయ విపత్తుల నిర్వహణ నిధుల నుంచి వీటికి కేటాయింపులు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్య పరిష్కారానికి అవసరం అయితే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడుతా. నూతనంగా నిర్మించబోయే అవుట్ ఫాల్ స్లూయిజ్ లు దీర్ఘకాలం రైతులకు ఉపయోగపడే విధంగా డిజైన్లు పక్కాగా రూపొందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఎదురుమొండి దీవుల వాసుల కల నెరవేరుస్తాం**

ఎదురుమొండి దీవుల్లో నివాసం ఉంటున్న 20 వేల మంది ప్రజల చిరకాల వాంఛ ఏటిమొగ - ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తాం. కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఈ హైలెవల్ బ్రిడ్జ్ కోసం ఇప్పటికే రూ.109 కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయి. అలైన్మెంట్ లో మార్పుల కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిన విషయాన్ని స్థానిక శాసన సభ్యులు తెలియచేశారు. రూ.60 కోట్లు వరకూ నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు సాస్కీ పథకంతో నుంచీ తగిన నిధులు సమకూరుస్తాము. నిర్ణీత కాల వ్యవధిలో ఏటిమొగ %-% ఎదురుమొండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం.

**అటవీ అనుమతుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి**

ఎదురుమొండి దీవుల పరిధిలో ఎదురుమొండి - గొల్లమంద మధ్య రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.13.88 కోట్లు కేటాయించాము. ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యింది. అయితే ఈ రోడ్డులో కొంత భాగం అటవీ శాఖకు చెందిన భూభాగం ఉంది. నాచుగుంటకు వెళ్లే రహదారి నిర్మాణం కూడా కొంత భాగం అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయింది. అటవీ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి.

కృష్ణా నది సముద్రంలో కలిసే హంసలదీవి పవిత్ర సాగర సంగమ ప్రాంతానికి ప్రజలు వెళ్లేందుకు అటవీ శాఖ కొంత రుసుము వసూలు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. హిందువులంతా ఈ ప్రాంతాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. వసూలు చేస్తున్న రుసుము తక్కువే అయినప్పటికీ భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కాబట్టి అటవీశాఖ అధికారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి" అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్, జిల్లా అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో

# గ్రీవెన్స్ నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి )

**– కూటమి నాయకులతో సఖ్యతగా, సమష్టిగా కలుపుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.**

**– పార్టీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు టెలీ కాన్ఫరెన్స్**

అమరావతి, నవంబర్ 5 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరిష్కరించి వుంటే మంత్రి లోకేష్ ప్రజాదర్బార్ కు 4వేల మంది ఎందుకు వస్తారు అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి అని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షులు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కృతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్ ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తుంది.. అందరూ సఖ్యతతో పనిచేయాలి.. సంయమనం పాటించండి.. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండంతో పాటు వైసీపీ దుష్ప్రచారాలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయండని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.

(మొదటిపేజీ తరువాయి )

- ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 75 మంది నిరుపేద కుటుంబాలకు రూ 35.01 లక్షలు రూపాయలు చెక్కులు పంపిణీ. - మంత్రి కొలుసు పార్థసారథి ...

**ఏలూరు/ నూజివీడు, నవంబరు 5 (లక్ష్యం ప్రతినిధి) :** నూజివీడు మండలం నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజక వర్గంలో 75 మంది నిరుపేద కుటుంబాలకు రూ 35.01 లక్షలు రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసి, యోగక్షేమాలను, ఆరోగ్య పరిస్థిని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అటువంటి మంచి ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. 16 నెలలు కాలంలో నూజివీడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు 995 మందికి రూ 7.14 కోట్లు రూపాయలు అందజేశామని అన్నారు. ఇంకనూ 554 మంది ధరఖాస్తులు మంజూరు కొరకు పంపియున్నామని, అవికూడా వెరిఫైచేయించి త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థపాలనకు పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యానికి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి నిదర్శనమన్నారు. జరిగిన మేలును పదిమందికి చెప్పాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేదవర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయనిధిని పునరుద్ధరించారన్నారు. గత పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశారన్నారు. గ్రామస్థాయి నుంచి నా వరకు కూటమి నాయకులంతా సేవా దృక్పథంతో పనిచేస్తున్నారని అన్నారు. వారం వారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, క్షేమంగా సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలన పట్ల అన్ని వర్గాలు ప్రజలు సంతృప్తి, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేస్తే నేడు చంద్రబాబు అభివృద్ధి సంక్షేమ దిశగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. జిఎస్టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి రూ 8 వేలు రూ 12 వేలు ఆదా అవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాకే అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సంతోషం వచ్చిందన్నారు. పెన్షన్లు సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ 15 వేలు అందించామని అన్నారు. ఆడపడుచులు కష్టాలు తీర్చేలా ఏడాదికి మూడు వంట గ్యాసు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు.

# లక్ష్మీపురంలో 'లక్ష్మీపురం రెస్టారెంట్' 'ప్రారంభం






**గుంటూరు నవంబర్ 5 లక్ష్యం ప్రతినిధి**
రుచికరమైన శాఖాహార, మాంసాహార వంటకాలతో పచ్చని మొక్కలతో పార్కును తలపించేలా నిర్మించినలక్ష్మీపురం రెస్టారెంట్ ను భోజన ప్రియులంతా సద్వినియోగం చేసుకోవాలని, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు .బుధవారం లక్ష్మీపురం మెయిన్ రోడ్ లోని పండరీపురం 5వ లైన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ను వారు ప్రారంభించారు .అనంతరం రెస్టారెంట్ ఆర్గనైజర్ భూపతితో కలిసి ,వివిధ వంటకాల రుచులను ఆస్వాదించారు. వెజ్, నాన్ వెజ్ తో పాటు శీతల పానీయాలు ,ఇతరత్రా ఐటమ్స్ ను నగర వాసులంతా ,అలాగే రాజధాని వాసులంతా ఆస్వాదించాలని పిలుపునిచ్చారు .ప్రత్యేకంగా శాఖాహారంలో టిఫిన్స్, భోజనాలు ,మాంసాహార వంటకాలు సౌత్ ఇండియా, నార్త్ ఇండియా బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్స్ను కట్టెల పొయ్యితో వండి వడ్డించడం అభినందనీయమన్నారు. తద్వారా స్వచ్ఛమైన రుచికరమైన వంటకాలను ఆస్వాదించడం జరుగుతుందన్నారు. తద్వారా అనారోగ్యాలు లేకుండా సంతృప్తికరమైన ఆహారం భుజించామనే తృప్తి మిగులుతుంది అన్నారు. శాఖాహార ,మాంసాహార ప్రియులంతా, రెస్టారెంట్లో వంటకాలను అందిపుచ్చుకో వాలని మేయర్ రవీంద్ర ,బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ,రెస్టారెంట్ఆర్గనైజర్ భూపతి కోరారు

## మండల ప్రజా పరిషత్ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శుల సమావేశము

**కొల్లిపర నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)**
మండలంలో ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శుల సమావేశము జరిగింది. ఈ సమావేశములో గ్రామములలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమములు, గ్రామములలో శానిటేషన్ మరియు మంచినీటి సరఫరా పై పంచాయతీ కార్యదర్శులకు తగు ఆదేశములు జారిచేసినారు మరియు కొల్లిపర మండలములో జరుగుచున్న ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రముల పై శ్రద్ధ వహించి, 100 శాతము నమోదు జరుగునట్లు చూడవలసినదిగా సూచించినారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి %ఒ% జిల్లా %+ూబొ% అధికారి శ్రీ చొప్పర క్రిష్ణ , తెనాలి డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీమతి కె.శ్రీదేవి ,





%+ూబొ% జిల్లా %జశీ-ూతీఎఱఅఱశీతీ% శ్రీ మోహన రెడ్డి, వీరుతో పాటుగా %పీఅూ% శ్రీమతి వి.విజయ లక్ష్మి, %ఱఎ.పీఅూ% శ్రీ సిహెచ్.భార్గవ తదితరులు హాజరైనారు.

## నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఎన్ఎస్ఆర్ కాలనీ గ్రామవాసులు.

### - అండర్ పాస్ ఏర్పాటు కు ఎన్ ఓ సి కీ కమిషనర్ షేక్ పజుల్లుల్ల వినతి.

లక్ష్యం న్యూస్ నాయుడుపేట నవంబర్-05
నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు ఎన్ ఓ సిఇవ్వాలి అని ఆ కాలనీవాసులు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ పజుల్లుల్ల ను కలిసి వినతి పత్రం అందజేశారు.నాయుడుపేట




పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళిత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కమీషనర్ కు వివరించారు.తమ ప్రాంతంలో రైల్వే గేటు మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. రైల్వే అధికారులు సోమవారం అండర్ పాస్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి ఎన్ ఓ సికావాలి అని అన్నారు అని తెలియజేశారు.సానుకూలం కమిషనర్ స్పందించి 06 తేదీన రైల్వే గేట్లను ఎన్ ఓ సిసందర్శిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడుకు చందు, జడ వెంకటేష్ , గోవిందు శ్రీనివాస్ కప్పల మునుస్వామి, దారా శేఖర్, కప్పల ముని రాజా, వినోద్ కుమార్, పాల్గొన్నారు.

## పశ్చిమ లో మూడు కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గుంటూరు నవంబర్ 5 లక్ష్యం ప్రతినిధి**
పశ్చిమ లో అభివృద్ధి ,సంక్షేమం తనకు రెండు కళ్ళు లాంటివని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు .బుధవారం పశ్చిమ లోని 36 డివిజన్ ,42వ డివిజన్లలో ఆమె పర్యటించారు. ఎస్విఎన్ కాలనీ వద్ద పలు డ్రైన్లు, రోడ్లకు శంకుస్థాపన చేశారు. అలాగే భాగ్యనగర్లో పలు డ్రైన్లు. రోడ్లకు శంకుస్థాపన చేశారు. సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఈ పనులు నిర్వహిస్తున్నట్లు మాధవి ప్రకటించారు. పశ్చిమ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పేదల చెంతకు చేర్చడమే తన లక్ష్యమన్నారు .ఎస్విఎన్ కాలనీ,జై కేసీ రోడ్డు మధ్య రోడ్లపై వేగంగా టిప్పర్లు తిరగకుండా ,ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరిస్తామని మాధవి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బుజ్జి, ,టిడిపి నేత కనపర్తి శ్రీనివాసరావు ,మన్నవ వంశీ తదితరులు పాల్గొన్నారు



# విజ్ఞాన్స్ యూనివర్సిటీ కొత్త చాన్స్లర్గా

## డాక్టర్ పావులూరి సుబ్బారావు బాధ్యతలు స్వీకరణ




చాన్స్లర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు

**గుంటూరు నవంబర్ 5(లక్ష్యం న్యూస్)::**
గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి కొత్త చాన్స్లర్గా ప్రముఖ శాస్త్రవేత్త, అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ పావులూరి సుబ్బారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్గా ఉన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ ఎకనామిక్ కౌన్సిల్ సభ్యుడు వంటి పలు కీలక హోదాలలో ఉన్నారు.డాక్టర్ సుబ్బారావు గారు ఆంధ్రప్రదేశ్లోని గోవాడ గ్రామానికి చెందినవారు. సంప్రదాయ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, కృషి, విద్యాపట్ల ఆసక్తితో ఎదిగి, ఉన్నత విద్య అనంతరం ఇస్రోలో 15 సంవత్సరాలు శాస్త్రవేత్తగా సేవలందించారు. ఆయన జీవితం స్వామి వివేకానంద బోధనలతో ప్రభావితమై దేశభక్తి, అంకితభావం, సాహసం వంటి విలువలను ప్రతిబింబిస్తోంది.1993లో ఆయన స్థాపించిన అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు కీలక భాగస్వామిగా, దేశీయంగా అనేక అంతరిక్ష వ్యవస్థలను రూపొందిస్తోంది. ఇప్పటివరకు 107 ఉపగ్రహాలు, 87 లాంచ్ వాహనాల తయారీ, సమీకరణ, పరీక్షలలో భాగస్వామ్యమైంది. చంద్రయాన్, ఆదిత్య, ఎస్పీఏడీఈఎక్స్ వంటి మిషన్ల విజయాలలో కీలక పాత్ర పోషించింది. ఈ సంస్థ రూపొందించిన ప్రతి వ్యవస్థ 100% విజయవంతం కావడం, సంస్థ నాణ్యత ప్రమాణాలకు నిదర్శనం.డా. పావులూరి సుబ్బారావు దేశ స్వయం సమృద్ధి పట్ల నిబద్ధతతో, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో పరిశోధనా సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం భారత సరిహద్దు భద్రత కోసం ఉపగ్రహ ఆధారిత ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్ వ్యవస్థలు అభివృద్ధి చేస్తున్నారు. ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పట్టణ ప్రణాళిక, ప్రకృతి విపత్తుల నిర్వహణ, వనరుల ప్రణాళిక, పైపులైన్ డిజైన్ వంటి సామాజిక సేవా ప్రాజెక్టులను కూడా ప్రారంభిం చారు.అంతేకాకుండా దేశంలోని దూరప్రాంతాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించేందుకు కూడా కృషి చేస్తు న్నారు. విద్యా సేవా దృక్పథంతో ఏకల్ గ్లోబల్ ట్రస్టీగా, ఏకల్ అభియాన్ సౌత్ ఇండియా మెంటర్గా, గిరిజనులు, ఆదివాసీలకు ప్రాథమిక విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.భారత ప్రభుత్వంనుంచి భాస్కర అవార్డు సహా అనేక జాతీయ పురస్కారాలు అందుకున్నారు. 2023లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి గౌరవించింది.చాన్స్లర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ %-% " విశ్వవిద్యాలయాలు కేవలం విద్యాపరమైనవిగా మాత్రమే కాక, పరిశ్రమాత్మక దృక్పథం కలిగినవిగా కూడా ఉండాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి చేర్చడం నా లక్ష్యం. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, విలువాధారిత విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాను. విద్యా విలువలు, పరిపాలన పారదర్శకత, పరిశోధన ప్రోత్సాహం, విద్యార్థుల అభివృద్ధి అనే నాలుగు స్తంభాలపై యూనివర్సిటీ ఎదుగుదల సాధిస్తాం," అని అన్నారు.విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, పరిశ్రమల భాగస్వామ్యాలలో ముందుండేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. సమాజ అభ్యున్నతికి విజ్ఞాన్ యూనివర్సిటీ మాదిరిగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పి. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, మాజీ డీజీపీ, విజ్ఞాన్స్ వర్సిటీ అడ్వైజర్ డాక్టర్ మాలకొండయ్య, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ దిరిశాల విజయరాము, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## స్తంభాలగరువు నారాయణ కిడ్స్ స్కూల్లో విశేషంగా స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ ప్రారంభం






**గుంటూరు నవంబర్ 5 లక్ష్యం ప్రతినిధి :-**
స్తంభాలగరువు నారాయణ కిడ్స్ స్కూల్లో బుధవారం స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ జరిగింది .ఈ సందర్భంగా ప్రదర్శించిన బాలల సృజనాత్మక అంశాలు అందర్నీ అలరించాయి. నారాయణ స్కూల్స్ ఏజీఎం విజయబాబు, ప్రిన్సిపల్స్ వై శ్రీనివాసరావు, ప్రమీల రాణి, కోఆర్డినేటర్ షమీం ,ఆర్ అండ్ డి మరియా , వైస్ ప్రిన్సిపల్ అమూల్య, భాగ్యలక్ష్మి కాన్ఫరెన్సును ప్రారంభించారు .చిన్నారుల తల్లిదండ్రులతో భేటీ అయ్యారు. విజ్ఞానాత్మకంగా ప్రదర్శించిన అంశాల పైన అంతకుముందు బోధించిన పాఠ్యాంశాల పైన తల్లిదండ్రులు, అడిగిన ప్రశ్నలకు పిల్లలు సమాధానమిచ్చేలా ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా విజయబాబు, వై శ్రీనివాసరావు ,ప్రమీల రాణి మాట్లాడారు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మక శక్తి యుక్తులను వెలికి తీసే లక్ష్యంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు .ఈ ప్రదర్శనలో విద్యార్థులు ఆయా పాఠ్యాంశాలపై అడిగిన ప్రశ్నలకు ముఖ్యంగా, తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు తడుముకోకుండా, సమాధానం చెప్పి అందరిని ఆశ్చర్య చెక్కితులను చేశారు. విజ్ఞానాత్మకంగా ఈ ప్రదర్శన సాగటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. నారాయణ స్తంభాల గారు స్కూల్ యాజమాన్యాన్ని, ఆధ్యాపకులను, ప్రిన్సిపాల్సును, ఉపాధ్యాయులను, అభినందించారు. అనంతరం స్కూల్లోని అందరిని ఏజీఎం విజయ్ బాబు ప్రశంసించారు. ఇటువంటి ప్రదర్శనలు అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తామని వివరించారు.

## పేకాట స్థావరంపై ఆకస్మిక దాడులు

### : ఎస్సై పి కోటేశ్వరరావు



**కొల్లిపర నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని అత్తోట గ్రామంలో పొలాల్లో ఈరోజు పేకాట స్థావరంపై కొల్లిపర పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ వర్గాల సమాచారంతో ఈ దాడులు నిర్వహించడం జరిగింది. అత్తోట గ్రామ శివారులలో పేకాట, బిళ్లాటలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న ఎస్సై పి కోటేశ్వరరావు తన సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులలో పేకాట, బిళ్ళాటలు నిర్వహిస్తున్నటువంటి 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1730 లు నగదు, 5 సెల్ ఫోన్లు, 3 బైకులు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తదనంతరం ఎస్సై పి కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధి గ్రామాలలో పేకాట, కోడి పందాలు, జూదం, బిళ్ళఆటలు, గంజాయి లాంటి వగైరా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఊరుకునేది లేదని ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు.

## అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం

**కొల్లిపర నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)**



కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకురాలు మోటూరి సుశీలమ్మ అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి మోటూరి సుశీలమ్మ కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, %జుశ పీఅజ%, గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



గుంటూరు నవంబర్ ఐదు లక్ష్యం ప్రతినిధిఅరండాల పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శారదా కాలనీ పశువుల పాకలో ,పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరండల్ పేట పోలీసులు అరెస్టు చేశారు .ఎస్ బి నుండి అందిన సమాచారం మేరకు సీఐ ఆరోగ్య రాజు ఆధ్వర్యంలో, ఎస్సై సుబ్బారావు తో కూడిన బృందం ,బుధవారం తెల్లవారుజామున,శారదా కాలనీ 9వ లైన్ లోని ఓ పశువుల పాకలో పేకాట ఆడుతున్న వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు .వారి నుండిఆరు సెల్ఫోన్లను ,37 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు .నగర శివారులలో ,నగరం మధ్యలో చట్ట విరుద్ధ కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన, కఠిన చర్యలు తప్పవని పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించారు .పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్నట్లుఎవరైనా గమనిస్తే ,తమకు ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసు ఉన్నతాధికారులు ప్రకటించారు.

# ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పరామర్శ పేరుతో రైతులపై దండయాత్రకు వెళ్ళాడు

## మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న

- ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో బుద్దా వెంకన్న మీడియా సమావేశం
- జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం
- సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చేంత సీన్ జగన్ కి లేదు
- చంద్రబాబు కుటుంబం రైతు కుటుంబం
- జగన్ కుటుంబం మైనింగ్ కుటుంబం...రైతు కుటుంబం కాదు
- ప్రజల తరుపున పోరాడటమే సీఎం చంద్రబాబు ధ్యేయం



**విజయవాడ 999**

కృష్ణాజిల్లాలో రైతుల పరామర్శకు అంటూ వెళ్లి పూలవర్షం కురిపించుకున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి... ఎవరైనా చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లినా కూడా ఇలాగే పూలు వేయించుకుంటాడంటూ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ఎద్దేవా చేశారు. రైతులు ఓట్లు వేయలేదన్న అక్కసుతో పరామర్శ పేరుతో జగన్ మోహన్ రెడ్డి రైతులపై కి దండయాత్ర లాగా వెళ్లాడని మండిపడ్డారు. రైతులపై ప్రేమ, సానుభూతి వుంటే కట్టమీద పోలాలు వున్న ప్రాంతంలో జగన్ పర్యటించాలి. కానీ జగన్ ఏ పోలంలోకి దిగి రైతులను పరామర్శించలేదన్నారు.కృష్ణ జిల్లాలో ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రైతుల పరామర్శ పేరుతో చేపట్టిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పై చేసిన విమర్శలను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చేంత సీన్ ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి కి లేదన్నారు. వై.ఎస్.జగన్ కుటుంబం మైనింగ్ కుటుంబం..ఫ్యాక్షన్ కుటుంబం, కాబట్టి రైతు సమస్యల గురించి ఏమి తెలియదన్నారు. అందుకే జగన్ తన పాలనలో మూడేళ్ల పాటు ఫసల్ భీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సొమ్మును చెల్లించలేదని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తో సమన్వయం చేసుకుంటూ డబ్బులు చెల్లించి 92 శాతం మంది రైతులకు భీమా అందేలా చూడటం జరిగిందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ఫసల్ భీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించ లేదని మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు. అలాగే ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే...15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పటం జగన్ అబద్ధాలకు పరాకాష్ట అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతులను పోలాల్లోకి దిగి పరామర్శించారని, వై.ఎస్. జగన్ మాత్రం ప్రధాన మార్గం నుంచి ప్రయాణిస్తూనే రైతులను పరామర్శిస్తాడన్నారు. రైతులను పరామర్శించటానికి వెళ్లిన అంత మందీ మార్భలం ఎందుకు అంటూ ప్రశ్నించారు. రైతుల పరామర్శకు వెళ్లే నాయకులు కార్లు,బైక్ లు, పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీగా చేయటం అవసరమా అంటూ నిలదీశారు. తుఫాన్ కారణంగా పంట నష్టపోయి బాధల్లో వున్న రైతులను అవహేళన చేసేందుకే అన్నట్లు రైతుల పరామర్శ పేరుతో దండయాత్ర కార్యక్రమానికి రూపకల్పన చేశాడన్నారు. తుఫాన్ రావటానికి వారం రోజుల ముందే బెంగుళూరు పారిపోయి, తుఫాన్ తగ్గిన వారం తర్వాత రాష్ట్రానికి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి రైతులను పరామర్శించే హక్కు నైతికంగా కోల్పోయారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ తుఫాన్ సమయంలో రాత్రింబవళ్లు ప్రజల కోసం పనిచేశారని తెలిపారు. సీఎంగా వున్న సమయంలో ఒకసారి పొలంలోకి దిగని ఎమ్మెల్యే జగన్ బురద లేని చోట మట్టి అంటకుండా పర్యటన బాగా చేశాడన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబు ను విమర్శించినంత మాత్రాన ఆయన ఛరిష్మాకు ఎలాంటి భంగం వాటిల్లదన్నారు. జగన్ మోహన్ రెడ్డి దండయాత్రలను మానుకొని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. ప్రకృతి విపత్తులను ఆపటం ఎవరికీ సాధ్యం కాదని, సీఎం చంద్రబాబు నాయుడు లెటెస్ట్ టెక్నాలజీ సాయంతో ఎక్కువ మోతాదులో నష్టం లేకుండా నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలందర్నీ ముందుగానే అప్రమత్తం చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ సమయంలో సమర్ధవంతంగా పనిచేసిందని, ప్రభుత్వం చర్యలను ప్రజలంతా హర్షిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జగన్ కు ఎలాంటి మంచి కనిపించదని, అబద్ధాలు, అసత్యాలు తో మోసాలు చేయడమే జగన్ కు తెలిసిన విద్య అన్నారు. విజయవాడ వరదల సమయంలో ఇస్తానని ప్రకటించిన కోటీ రూపాయాలు ఎవరికి ఇచ్చాడో సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు. దేశంలోనే అత్యధిక సంపన్నుడిగా వై.ఎస్.జగన్ రెడ్డి తన అఫిడవిట్ లో పేర్కొన్న జగన్ రెడ్డి కోటి రూపాయలు ఎందుకు ఇవ్వలేకపోతున్నాడో అర్థం కావటం లేదన్నారు. ప్రజల సమస్యలపై పోరాడటమే సీఎం చంద్రబాబు ద్యేయమన్నారు. సీఎం చంద్రబాబు ఒక పడి లేచిన కేరటమన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేసిన సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా బయటికి వచ్చారని, జగన్ 42 వేల కోట్లు దోచుకోని జైలుకు వెళ్లాడన్నారు. చంద్రబాబు ను జగన్ తండ్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కూడా ఇబ్బందులు పెట్టాలని ఎంక్వైయిరీలు వేసినా ఉపయోగం లేకుండా పోయాయన్నారు.. సీఎం చంద్రబాబు ఒక ఆకాశం లాంటి వారని, ఆయన పై బురద జల్లాలని చూస్తే ఆ బురద వారి ముఖంపైనే పడుతుందన్నారు. ఎమ్మెల్యే జగన్ ఇలా ఇష్టం వచ్చిన రీతాలో మాట్లాడితే ప్రజలు ఈసారి ఇప్పుడిచ్చిన ఆ 11 సీట్లు లాక్కుంటారని హెచ్చరించారు.

# కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే



**గుంటూరు నవంబర్ ఐదు లక్ష్యం ప్రతినిధి**

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ప్రాణం అని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు.శ్రీనివాసరావు తోటలోని తన కార్యాలయంలో ఆమె బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తల ఆర్థిక ,సామాజిక, రాజకీయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణమని అన్నారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులుగా కార్యకర్తలు నిలుస్తున్నారని అన్నారు. కుటుంబంలోని పెద్ద మాత్రమే ఇతరుల సమస్యలను పరిష్కరిస్తారు అంటారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, లోకేష్ నాయకత్వంలో, జిల్లా మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధుల సహకారంతో పశ్చిమ లోని కార్యకర్తల సమస్యల పరిష్కారానికి తాను ముందుంటానని అన్నారు. ప్రతి కార్యకర్తకు ఎటువంటి ఆపద ,ఇబ్బంది ఎదురైన ,స్పందించి న్యాయం చేస్తామని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు. కార్యకర్తలను మాత్రమే కాకుండా వారి కుటుంబీకుల సమస్యలు కూడా పరిష్కరిస్తామని చెప్పారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అండ,దండ అని ఎమ్మెల్యే మాధవి అన్నారు.

# మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు ఐతవరం ఎత్తిపోతల పథకానికి వెళ్ళే సిమెంట్ రోడ్డు కు రూ 44 లక్షల రూపాయల నిధులు విడుదల



జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నిధుల నుంచి నందిగామ మండలం ఐతవరం గ్రామంలోని ఎత్తిపోతల పథకానికి వెళ్ళే ప్రధాన రహదారి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ 44 లక్షల రూపాయల నిధులను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా కు ఉత్తర్వులు అందజేశారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులను రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు నూకనమ్మ మంగళవారం నాడు ఐతవరం గ్రామంలో మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు కి అందజేశారు. తన విజ్ఞప్తి మేరకు స్పందించి ఐతవరం ఎత్తిపోతల పథకం రహదారి నిర్మాణం కోసం రూ 44 లక్షల రూపాయల నిధులను మంజారు చేసిన ఆర్ కృష్ణయ్య కి వసంత నాగేశ్వరరావు ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకీ వీరస్వామి, సోసైటీ అధ్యక్షులు ముద్దుకూరి రామారావు, మద్దాలి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కార్తీక పౌర్ణమి వేళ జనసేన నేతల సేవా నేరతి

## - 5000 మందికి పులిహోర, వాటర్ ప్యాకెట్ల పంపిణీ

కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న హంసలదీవి సముద్ర తీరానికి స్నానాలు ఆచరించడానికి వస్తున్న భక్తుల కోసం కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు 5000 మందికి పులిహోర, వాటర్ ప్యాకెట్లను అందించారు. సముద్రం వద్ద, హంసలదీవి దేవాలయం దగ్గర అక్కడ ఇక్కడ రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరె గంగయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు



పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ లో చైర్ పర్సన్లు పూత బోయిన కరుణ్ కుమార్, కోట సుబ్బారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు , సిద్ధినేని అశోక్ నాయుడు, తోట సోమశేఖర రావు,ఇజ్జినేని



శివాజీ, కాగిత రామారావు, అప్పికట్ల వినోద్ సనక జగన్, చెన్ను వెంకటేశ్వరరావు జరుగు పోతురాజు, పుష డపు భాను, కడవకొల్లు శ్రీనివాసరావు జరుగు లక్ష్మణ టీడీపీ నేత బడే వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి విశేష అభిషేక అర్చనలు..



**తాడికొండ,నవంబర్ 05(లక్ష్యం)**

మండల కేంద్రమైన తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం వారి భవాని క్షేత్రము తాడికొండ శివారు బడేపురం కొండ దిగువన గల క్షేత్రం నందు కొలువైన గంగా ఉమా సహిత ఉమామహేశ్వర స్వామి వారికి దేవత దీపావళి అయిన కార్తీక పౌర్ణమి బుధవారం నాడు స్వామివారికి విశేష అభిషేక అర్చనలు తాడికొండ భవాని పీఠ కార్యదర్శి కొల్లిపర శర్వాణి ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో భవాని పీఠ కోశాధికారి శ్రీమతి కొల్లిపర సుభాషిణి దినేష్ లు పాల్గొని విశేష అభిషేక అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని పీఠ పోషకులు శాఖమూరి శివన్నారాయణ స్వామి, భవాని పీఠ సభ్యులు రెడ్డి వెంకటేశ్వర్లు,బడేపురంకు చెందిన పుర ప్రముఖులు కాలిశెట్టి రమేష్ ధర్మపత్ని జగ్గమ్మ,కాలిశెట్టి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. రాత్రికి గంగా ఉమా సహిత ఉమామహేశ్వర స్వామి వారికి జ్వాలా తోరణం,దీపార్చన,భవాని పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ ధర్మపత్ని సుగుణల పర్యవేక్షణలో జరిగాయి.ఈ కార్యక్రమంలో భవాని పీఠ ప్రత్యేక సలహాదారులు శ్రీమతి మల్లిక కిషోర్,కుమారుడు ఫణి సత్య శ్రీ గౌరీష్, భవాని పీఠ కార్యదర్శి శ్రీమతి శర్వాణి బాలాజీ శర్మ, భవాని పీఠ సభ్యులు దినేష్ శర్మ, బాలాజీ శర్మ,భవాని పీఠ పోషకులు విజయవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నాగ వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.చివరిగా తీర్థప్రసాద వినియోగం జరిగింగి.అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న అని తాడికొండ భవాని పీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ అన్నారు.ఆయన మండల కేంద్రమైన తాడికొండలోని శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం ఆధ్వర్యంలో దీక్షాపరులకు 42 రోజుల అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఆయన కార్తీక పౌర్ణమి సందర్భంగా గురు పీఠము నందు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన భక్తులను మాలధారణ పరులను ఉద్దేశించి మాట్లాడారు.మనిషిలో మహోన్నత స్థితి పొందటానికి ఆధ్యాత్మికత ముఖ్య సాధనమని అన్నారు. భవాని పీఠ వ్యవస్థాపకురాలు శ్రీమతి సుగుణ శర్మ మాట్లాడుతూ మహిళా చైతన్యం మహిళల్లో సేవ ధార్మిక ఆధ్యాత్మికత అలవడితే తద్వారా ఆ కుటుంబ వ్యవస్థ అన్ని రంగాలలో శుభప్రదంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భవాని పీఠ ప్రత్యేక సలహాదారురాలు శ్రీమతి మల్లిక కిషోర్, భవాని పీఠ ప్రధాన కార్యదర్శి శర్వాణి బాలాజీ శర్మ, కోశాధికారి సుభాషిణి దినేష్ శర్మ, భవాని పీఠ వేద పండితులు బాలాజీ శర్మ, భవాని పోషకులు ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడుకు చెందిన భవిరిశెట్టి వెంకటేశ్వర్లు ధర్మపత్ని పద్మావతి,స్థానిక కనకదుర్గ ఆధ్యాత్మిక మండలికి చెందిన సభ్యులు తాడికొండ శివారు బడేపురంకు చెందిన ఆంజనేయ స్వామి వారి భక్త భజన బృందం వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ముందుగా విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచన,దీక్షాధారణ విగ్నేశ్వర,ఉమా మహేశ్వర, దుర్గాభవాని అమ్మవార్ల పూజ, భజన,గణపతి,దుర్గ,రుద్ర హోమాలు జరిగాయి.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భవాని పీఠ వ్యవస్థాపకులు గురూజీ శర్మ ధర్మపత్ని సుగుణలు ముత్తైదులను నూతన వస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు.

# ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోబుధవారం కార్తీక శోభ



నేడు అత్యంత పరమ పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా నది పుణ్యస్నానాలు ఆచరించి పలు శైవ క్షేత్రాలు వేకువ జాము భక్తులరద్దీ కొనసాగుతుంది 365 ఒత్తుల కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకుంటున్నారు భక్తులు హర హర మహాదేవ శంభో శంకర అనే పంచాక్షరి మంత్రంతో మారుమోగుతున్నదేవాలయాలు రామలింగేశ్వర స్వామి దేవాలయం, పల్లగిరి కొండపై భవాని శంకర్ స్వామి దేవాలయం, విజ్ఞాన నందీశ్వర దేవాలయం,కాంద్రపాడు పంచముఖేశ్వర స్వామి దేవాలయం, దక్షిణ కాశీగా పిలవబడే కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం, గుడిమెట్ల ఏటూరు కంచికచర్లలో పలు శైవ క్షేత్రాలలో కార్తీక పౌర్ణమి శోభ సంచరించుకుంది



**గుంటూరు,నవంబర్ 05(లక్ష్యం)**

దేవతల దీపావళిగా పిలవబడే కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన కొల్లిపరలోని శ్రీ గంగా పార్వతీ సమేత ముక్తేశ్వర స్వామివారికి అర్ధనారీశ్వర ప్రత్యేక అలంకరణ జరిగింది ఈ సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకము విశేష అర్చనలు ఆలయ అర్చక స్వామి కొల్లిపర నిరంజన్ ఆధ్వర్యంలో జరిగాయి. తెల్లవారుజామునే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేషాభిషేకాలు అర్చనలు నిర్వహించారు. సాయంకాలం ప్రదోష కాలార్చన, జ్వాలాతోరణం,కార్తీకదీపం అర్చనలు జరిగాయి.



**గుంటూరు,నవంబర్ 05(లక్ష్యం)**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి వారి ఆలయం నందు ఆలయ అర్చక స్వామి కొల్లిపర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి విశేష విశేషాలు అలంకారాలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి విశేష అభిషేకార్చనలు,కార్తీక దీపార్ధనలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ విద్యార్థుల

# అస్వస్థతకు కారకులను కఠినంగా శిక్షించాలి



గుంటూరు నవంబర్ 5 లక్ష్యం ప్రతినిధి :రాజధాని అమరావతిలోని నిడమర్రు వద్ద ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్లో ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులకు న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం అయిన పత్రిక ప్రకటన విడుదల చేశారు .మూడు రోజుల క్రితం ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ని హాస్టల్ లో చికెన్ ,పన్నీర్ వంటి ఆహార పదార్థాలను తీసుకొని సుమారు 200 నుండి 300 మంది వరకు విద్యార్థులు అస్వస్థత పాలయ్యారన్నారు. వీరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు అన్నారు. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసిందన్నారు . విషయాన్ని బయటికి పోకకుండా యాజమాన్యం దాచి పెట్టిందన్నారు. విద్యార్థులు నుండి అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న యాజమాన్యం, సక్రమమైన ఆహారం, భద్రత పెట్టకుండా విద్యార్థుల జీవితాలతో, ప్రాణాలతో చెలగాటమాడటం దుర్మార్గమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విచారించాలని ,బాధ్యులను శిక్షించాలని కోరారు. అలాగే ఉన్నత విద్యా మండలి అధికారులు కూడా సమగ్రంగా విచారణ జరిపి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు ఉపేక్షిస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



# నరసరావుపేటలో ఐ ఎఫ్ బి పాయింట్ నూతన బ్రాంచ్ ప్రారంభం

## - ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు



**నరసరావుపేట నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లాలో ఏకైక ఐ ఎఫ్ బి పాయింట్‌గా రూపుదిద్దుకున్న నూతన బ్రాంచ్‌ను నరసరావుపేటలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. మోర్ సెంటర్ ఐసిఐసిఐ బ్యాంక్ పక్కన ఉన్న విజేత ఎలక్ట్రానిక్స్‌లో స్థాపించిన ఈ ఐ ఎఫ్ బి పాయింట్ – లివింగ్, కిచెన్, లాండ్రీ వ్యాపార బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ లో ఎలక్ట్రానిక్ వస్తువులకు జీఎస్టీ తగ్గుదల వల్ల వినియోగదారులకు లాభం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగసరపు సుబ్బరాయ గుప్తా, అత్తులూరి సుబ్బారావు, విజేత ఎలక్ట్రానిక్స్ అధినేత అరవపల్లి నరసింహారావు, అఖిలేష్,ఐ ఎఫ్ బి ఏపీ బిఎం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోపలువార్డులలోని శంకుస్థాపన కార్యక్రమాల్లోపాల్గొన్నమున్సిపల్ చైర్మన్ రఫాని







**చిలకలూరిపేట నవంబర్ 5 లక్ష్యం న్యూస్**
మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని 37వ వార్డు నందు 9.5లక్షలతో డ్రైన్ 34 వార్డు లో 8.7 లక్షలతో రోడ్ 32 వ వార్డు లో 16.0లక్షలతో రోడ్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిధులు గా మున్సిపల్ చైర్మన షేక్. రఫాని ఆయా వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు శివమ్మ, కోటనాయక్, రాజేంద్ర,ఇన్చార్జిలు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా పైవార్డులలో జరిగిన శంకుస్థాపనలే నిదర్శనమని అన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా నందిగామ స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల నందిగామ లో ఫ్రెషర్స్ డే

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాయప్ప



నూతన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో అత్యంత విలువైన కళాశాల కాకాని వెంకటరత్నం కళాశాలని ఈ కళాశాలలో ఎంతోమంది చదువుకొని వివిధ ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని తెలిపారు కళాశాలలో అన్ని సదుపాయాలు సమగ్రంగా ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకొని తమ భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని సూచించారు జిల్లాలోని అతి పెద్ద లైబ్రరీ జిమ్ అలాగే ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విభాగాలు ఉన్నాయని వీటిని ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు సులువుగా ఉద్యోగ అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అత్యంత నైపుణ్యం కలిగిన అధ్యాపకులు కళాశాలలో ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు ఈ సభలో కళాశాలలోని వివిధ శాఖలకు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులకు కళాశాలకు సంబంధించిన క్రమశిక్షణ ,విద్యావిషయాలను, వివరిస్తూ, క్రమం తప్పక కళాశాలకు హాజరు కావడం అలాగే ఎప్పటి సబ్జెక్టులను అప్పుడు పూర్తి చేసుకోవడం విద్యార్థులు అంకితభావం సేవా దృక్పథం కలిగి సామాజిక సంక్షేమానికి పాటుపడే విధంగా విద్యను అభ్యసించాలని, ఆకాంక్షించారు . విద్యతోపాటుగా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ నైతిక విలువలు పాటిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ కళాశాల పేరును ,తల్లిదండ్రుల ఆకాంక్షలను నిలబెట్టవలసిందిగా కోరారు .భోజనానంతరం విద్యార్థినీ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు ఇదే సభలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్వెల్లు నిర్వహించడం జరిగింది ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు కళాశాల ను వీడి జీవితంలో స్థిరపడబోతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు భావి జీవితం ఎంతో ఉన్నతంగా ఉండాలని అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది అభిలషించారు ఈ సభలో కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ చాట్ల కిషోర్ ఇంగ్లీష్ శాఖ అధ్యక్షులు పాల్ బాబు, వాసుదేవరావు రసాయన శాస్త్ర అధ్యక్షులు ఎం ఎం వి వై స్వామి, వాణిజ్య శాస్త్ర విభాగాధ్యక్షులు డాక్టర్ కొండ్రు రమేష్ బాబు భౌతిక శాస్త్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ పులి రజనీకాంత్,గణిత శాస్త్ర విభాగాధిపతి డి సునీత చరిత్ర శాఖ అధ్యక్షులు రాజమణి , కిషోర్ బాబు, అప్పారెడ్డి, మధుసూదన్ రావు పాల్గొని ఈ వికార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనండితరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సభ ముగిసింది

# ఎన్టీఆర్ జిల్లా నందిగామ స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల

## నందిగామ లో ఈరోజు ఫ్రెషర్స్ డే

కె వి ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాయప్ప అధ్యక్షత వహించారు ఆయన నూతన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో అత్యంత విలువైన కళాశాల కాకాని వెంకటరత్నం కళాశాలని ఈ కళాశాలలో ఎంతోమంది చదువుకొని వివిధ ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని తెలిపారు కళాశాలలో అన్ని సదుపాయాలు సమగ్రంగా ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకొని తమ భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని సూచించారు జిల్లాలోని అతి పెద్ద లైబ్రరీ జిమ్ అలాగే ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విభాగాలు ఉన్నాయని వీటిని ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు సులువుగా ఉద్యోగ అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అత్యంత నైపుణ్యం కలిగిన అధ్యాపకులు కళాశాలలో ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు ఈ సభలో కళాశాలలోని వివిధ శాఖలకు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులకు కళాశాలకు సంబంధించిన క్రమశిక్షణ ,విద్యావిషయాలను, వివరిస్తూ, క్రమం తప్పక కళాశాలకు హాజరు కావడం అలాగే ఎప్పటి సబ్జెక్టులను అప్పుడు పూర్తి ...అప్పుడు పూర్తి చేసుకోవడం విద్యార్థులు అంకితభావం సేవా దృక్పథం కలిగి సామాజిక సంక్షేమానికి పాటుపడే విధంగా విద్యను అభ్యసించాలని, ఆకాంక్షించారు . విద్యతోపాటుగా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ



నైతిక విలువలు పాటిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ కళాశాల పేరును ,తల్లిదండ్రుల ఆకాంక్షలను నిలబెట్టవలసిందిగా కోరారు .భోజనానంతరం విద్యార్థినీ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు ఇదే సభలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్వెల్లు నిర్వహించడం జరిగింది ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు కళాశాల ను వీడి జీవితంలో స్థిరపడబోతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు భావి జీవితం ఎంతో ఉన్నతంగా ఉండాలని అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది అభిలషించారు ఈ సభలో కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ చాట్ల కిషోర్ ఇంగ్లీష్ శాఖ అధ్యక్షులు శ్రీ పాల్ బాబు శ్రీ వాసుదేవరావు రసాయన శాస్త్ర అధ్యక్షులు శ్రీ ఎం ఎం వి వై స్వామి వాణిజ్య శాస్త్ర విభాగాధ్యక్షులు డాక్టర్ కొండ్రు రమేష్ బాబు భౌతిక శాస్త్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ పులి రజనీకాంత్ ఇంకా శ్రీ కిషోర్ బాబు శ్రీ అప్పా రెడ్డి శ్రీ మధుసూదన్ రావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సభ ముగిసింది

# ప్రతి గ్రామంలో 50 మంది రైతులను ప్రకృతి సేద్యానికి ప్రోత్సహించండి. పలు పంటల విధానంలో ప్రకృతి వ్యవసాయం చేయడం రైతుకు లాభదాయకం

## పల్నాడు కలెక్టర్ కృతికా శుక్ల .





రాజుపాలెం లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల లను పరిశీలిస్తున్న కలెక్టర్ కృత్తిక శుక్ల.

**లక్ష్యం, రాజుపాలెం.–**
ప్రతి గ్రామంలో కనీసం 50 మంది రైతులను ప్రకృతి వ్యవసాయ సాగులోకి తీసుకురావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్ల సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (%చీవీచీఖీ%) కార్యక్రమం క్రింద, రైతు సాధికార సంస్థ (%ోూ%) ఆధ్వర్యంలో ఐసిఆర్పీలకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ రాజుపాలెం మండలంలోని రైతు నాగేశ్వరరావు, జ్యోతి ప్రకృతి క్షేత్రాలను సందర్శించారు.మొదటగా ప్రకృతి వ్యవసాయంలోని తొమ్మిది సార్వత్రిక సూత్రాలు గురించి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి వివరణ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ ప్రకృతి పద్ధతుల్లో సాగుచేస్తున్న ఆరు ఎకరాల పొలాన్ని పరిశీలించారు అనంతరం వ్యవసాయ క్షేత్రం లో ఏర్పాటు చేసిన సభలోకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం 82 వేల ఎకరాల్లో ప్రకృతి సాగు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే ఖరీఫ్ సీజన్‌లో 60 వేల ఎకరాల్లో %ూవీణూ% విధానం అమలవుతోందని తెలిపారు.ప్రతి మండలంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలు (%దీ=జం%) ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ సంవత్సరం సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని, దాని ద్వారా ఉత్పత్తులకు మార్కెట్ ధర కంటే 1.5 రెట్లు ఎక్కువ ధర లభిస్తుందని తెలిపారు."ఇలా సాగు చేయడం వల్ల వినియోగదారులకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం లభిస్తుంది," అన్నారు.ప్రకృతి సాగులో వాడే ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం, కోడిగుడ్డు నిమ్మరసం, విత్తన గుళికల తయారీ విధానాలను ప్రదర్శించారు.రైతు కూలీలతో మమేకమై వారి కుటుంబ స్థితి, పనుల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు.కూలీల కొరతను అధిగమించడానికి ప్రభుత్వం అందిస్తున్న డ్రోన్ పిచికారీ విధానాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి మాట్లాడుతూ "ప్రకృతి పర్యావరణాన్ని కాపాడటానికి, పంటలను ప్రకృతి వైపరీత్యాలనుంచి రక్షించడానికి రైతులు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి," అన్నారు.ప్రస్తుతం జిల్లాలో 132 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం అమలవుతోందని, రబీ సీజన్‌లో 398 గ్రామ పంచాయతీల్లో %చీవీచీఖీ% క్రింద అమలు చేయబోతున్నామని తెలిపారు.ప్రతి మూడు గ్రామాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, మొత్తం 190 క్లస్టర్లలో 125 మంది రైతులు 125 ఎకరాల్లో ప్రకృతి సాగు చేపడతారని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ ఝాన్సీ, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట్రావు, ఏపీఎంఐ పిడి ఆంజనేయులు, తాసిల్దార్, క్రోసూరు డివిజన్ %ూణూ% మస్తానమ్మ, తహసీల్దార్ ఎన్. సరోజ , వివిధ శాఖల అధికారులు,రైతులు, సి,ఆర్,పి లు పాల్గొన్నారు.

# తొలి సోషలిస్ట్ విప్లవ దినోత్సవం వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న జరుగుతున్న రెడ్ వాలంటీర్లు కవాతు జయప్రదం చేయండి - (సిపిఎం)

**నందిగామ ,లక్ష్యం:**
నందిగామ సుందరయ్య కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ సొవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి 10గంటలకు రెడ్ వాలంటీర్స్ కవాత్ స్టార్ట్ అవుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్. బాబూరావు సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ తదితరులు ప్రసంగిస్తారన్నారు.1917లో సోవియట్ విప్లవం జయప్రదమై సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం జరిగిందని,అందరికీ విద్య,వైద్యం,ఉపాధి కల్పించడమే కాక,కార్మికవర్గానికి 8గంటల పనిదినం అమలు చేసిందని, మహిళల హక్కులను కాపాడిందని చెప్పారు.అనంతరం రష్యా స్ఫూర్తితో ప్రపంచంలో చైనా, క్యూబా,వియత్నాం తదితర దేశాల్లో కార్మికవర్గ రాజ్యాలు ఏర్ప డ్డాయన్నారు.నేడు చైనా ప్రపంచంలో అప్రతి హతంగా పురోగమిస్తోందని,మరోవైపు పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో కూరుకు పోతోందని అన్నారు. సిపిఎం నందిగామ టౌన్ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ ప్రపంచ పెట్టుబడిదారీ దేశాలకు నాయకత్వం వహిస్తున్న అమెరికాలో నేడు నిరుద్యోగం పెరగడమేకాక,ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతోందన్నారు.ఈ సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రపంచం లోని అన్ని దేశాలపై అక్రమంగా సుంకాలు విధిస్తోందని అన్నారు...ఈ



కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, గోపి నాయక్,ఏవి నారాయణ,కర్రీ వెంకటేశ్వరరావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రాన్ని టెంపుల్ టూరిజం హబ్ గా మార్చాలన్నదే

## ముఖ్యమంత్రి లక్ష్యం : మాజీమంత్రి ప్రత్తిపాటి







–సకల దేవతల అనుగ్రహంతో రైతులకు మేలు జరిగితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.
–బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, సభ్యుల్ని అభినందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 5 లక్ష్యం న్యూస్**
రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు, ఏపీని టెంపుల్ టూరిజానికి హబ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానోద్దేశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, తొలుత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సభ్యులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**సకల దేవతల అనుగ్రహంతో రైతాంగానికి మేలు కలగాలి.**
తిరుమల సహా పలు ప్రధానఃఆలయాలను కలుపుతూ ఆధ్యాత్మిక, పర్యాటక అనుభూతికి ప్రాధాన్య మిస్తూ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. ఆంజనేయస్వామి సహా సకల దేవతల అనుగ్రహం, ఆశీస్సులతో రాష్ట్ర రైతాంగానికి మేలు కలగాలని, అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. పేరు ప్రతిష్టలతో పాటు విద్వత్తు, మహిమ గల బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠకు ఎలాంటి మచ్చ లేకుండా, భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా నూతన ధర్మకర్తల మండలి నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఆలయ ఛైర్మన్ సహా ధర్మకర్తల మండలి నియామకంలో కూటమిపార్టీలకు సమప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఛైర్మన్ గా గుంటు కోటేశ్వరరావు, ధర్మకర్తలుగా పరుచూరి వెంకటేశ్వర్లు, అనిల్ , మర్రి శ్రీనివాసరావు, మద్దిరాల వెంకటేశ్వర్లు, కావూరి ముత్యాలమ్మ, రొంపిచర్ల జ్యోతి, కుంభా అనూష, కంభం పల్లి వెంకట సుకన్య, మురికిపూడి సంతోష్, తదితరులను నియమించడం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. అంతరం వారిని సన్మానించి, అభినందనలు తెలిపారు.ప్రమాణ స్వీకారోత్సవంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులుగుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సోంబాబు, కోడె హనుమంతరావు , పూసల హరిబాబు, తెలుగు మహిళా నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట లో వైభవంగా కార్తీక పౌర్ణమి

## - శివభక్తుల ఉత్సవాలు
## - భక్తులతో మమేకమైన ఎమ్మెల్యే అరవింద బాబు







నరసరావుపేట నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)::
హిందూ మత విశ్వాసాల్లో ప్రత్యేక స్థానాన్ని పొందిన కార్తీక పౌర్ణమి పండుగ నరసరావుపేట నియోజకవర్గంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ బద్ధంగా శివునికి హారతులు ఇచ్చారు. కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నరసరావుపేట మండలం లింగంగుంట కాలనీలో శివాలయం వద్ద ఎన్ ఎస్ పి కాలువలో జ్యోతులు వదులుతూ భక్తులు శివుని పూజించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు భక్తులను పలకరించి, శివుని దర్శనం చేసుకున్నారు. తర్వాత పాతూరి శివాలయంలో శివలింగానికి అభిషేకం చేయించి, స్థానికుల యోగక్షేమాలను తెలుసుకున్నారు. భక్తి భావంతో కూడిన ఈ కార్యక్రమం ద్వారా ఆయన స్థానిక ప్రజలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు.కార్తీక పౌర్ణమి హిందూ క్యాలెండర్ లో కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి రోజు. బుధవారం చంద్రుడు పూర్తిగా పూర్ణిమ కావడంతో దైవిక శక్తులు ప్రధానంగా ప్రకాశించి, భక్తులకు మోక్ష ప్రాప్తికి అనుకూలమైన కాలంగా పరిగణించబడుతుంది. ప్రత్యేకించి శైవ, వైష్ణవ సంప్రదాయాల్లో ఈ పండుగకు ప్రాముఖ్యత ఉంది. శివభక్తులు ఈ రోజు గంగా స్నానం, దీపారాధన, శివపుజలు చేస్తూ పవిత్రతను పొందుకుంటారు. పురాణాల ప్రకారం, ఈ దినాన చంద్రుడు అమృతం తాగిన తర్వాత దేవతలకు అమృతాన్ని పంచిన సందర్భం జరిగిందని, అందుకే ఈ రోజు 'కార్తీక పౌర్ణమి'గా పిలువబడుతుంది. త్రిపురారి పూజ, గోపూజ, చతుర్మాస్యం ముగింపు వంటి కార్యక్రమాలు కూడా ఈ రోజు జరుగుతాయి. ఈ పండుగ భక్తి, దానధర్మాలు, సామాజిక ఐక్యతను ప్రోత్సహించడంతో పాటు, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే విశిష్టత కలిగి ఉంది. నరసరావుపేట మండలం లింగంగుంట కాలనీలో ఉన్న శివాలయం వద్ద ఈ రోజు సాయంకాలం భక్తులు ఎన్ ఎస్ పి కాలువలో జ్యోతులు వదులుతూ శివుని స్తుతించారు. ఈ దృశ్యం చుట్టూ మొక్కుబడి, మంత్రోచ్చారణలు, భజనలతో వాతావరణం దైవికంగా మారింది. ఈ సమయంలో ఏర్పడిన ఈ ఉత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పెషల్ గెస్ట్‌గా పాల్గొన్నారు. భక్తుల మధ్య ప్రవేశించి, వారిని ఉత్సాహవంతంగా పలకరించిన ఆయన, శివుని దర్శనం చేసుకుని పూజల్లో పాల్గొన్నారు. "కార్తీక పౌర్ణమి శివభక్తులకు అమృత తుల్యం. ఈ పండుగలో మనం అందరం కలిసి భక్తి పాటిస్తూ, సమాజంలో ఐక్యతను పెంచుకోవాలి" అని ఆయన అన్నారు. అనంతరం, పాతూరి శివాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే అరవింద్ బాబు, శివలింగానికి పాలు, తేనె, తులసి, బిల్వపత్రాలతో అభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, మహిళలు, యువత పాల్గొన్నారు. అభిషేకం తర్వాత భక్తులతో మమేకమై మాట్లాడిన ఆయన, వారి సమస్యలు, యోగక్షేమాలను శ్రద్ధగా విని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "మా ప్రభుత్వం ఆధ్యాత్మిక విలువలను గౌరవిస్తూ, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఇలాంటి పండుగలు మనల్ని మరింత దగ్గర చేస్తాయి" అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాలు నిర్వహణలో శివాలయ కమిటీ, స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించారు. కార్తీక మాసంలో రోజూ జరిగే వ్రతాలు, పూజలు ద్వారా భక్తులు తమ జీవితాల్లో శాంతి, సమృద్ధిని పొందుకుంటున్నారని స్థానికులు చెప్పారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ఈ పండుగలో చురుకుగా పాల్గొనడం వల్ల స్థానికుల్లో ఆయన పట్ల మరింత ఆదరణ పెరిగింది. ఈ ఉత్సవాలు మండలంలో భక్తి వాతావరణాన్ని మరింత ఉధృతం చేశాయి.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి ఆత్మీయ సమావేశం నేడు

**- ప్రజాసేవలో 10 ఏళ్లు పూర్తి: సేవా సమితి వ్యవస్థాపకులు షేక్ పాషా వలి, ఓరుగంటి చెన్నకేశవరావు**



**మాచర్ల :(లక్ష్యం న్యూస్)** : డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి నేడు తన 10వ వార్షికోత్సవం మరియు దివంగత మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతిని పురస్కరించుకుని ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు సమితి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ పాషా వలి, ఓరుగంటి చెన్నకేశవరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కలాం ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. వికలాంగులు, వృద్ధులకు దుప్పట్లు, తోపుడు బండ్లు వంటి సహాయ సామాగ్రిని అందిస్తూ నిరంతరం ప్రజాసేవలో ఉంటున్నామని పేర్కొన్నారు.నేడు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, పట్టణ సిఐ వెంకటరమణ పలువురు అధికారులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. అనంతరం, వివిధ రంగాల్లో కృషి చేసిన పలువురిని ఘనంగా సన్మానించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# రేపు మంత్రి నారా లోకేష్ దగదర్తి రాక

## దివంగత మాలేపాటి కుటుంబ సభ్యులను పరామర్శించనున్న లోకేష్



లక్ష్యం న్యూస్ (నెల్లూరు )నవంబర్-05 : రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం దగదర్తికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 6 గంటలకు మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని నివాసం నుంచి బయలుదేరి 9.30 గంటలకు కావలి నియోజకవర్గం దగదర్తికి చేరుకుంటారు. దగదర్తిలో ఏపీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

# 'తుఫాను పేరుతో రెచ్చగొట్టడం మానుకో జగన్'

## - కూటమి సహాయక చర్యలపై బురద చల్లేందుకు పర్యటనలు: మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జునరావు ధ్వజం



**మాచర్ల (లక్ష్యం న్యూస్):**
తుఫాను బాధితుల పరామర్శల పేరుతో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు హెచ్చరించారు. బుధవారం మాచర్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రాజకీయ నాటకాలు మానుకో:**
జగన్ అధికారంలో ఉన్నప్పుడు ప్రకృతి విపత్తుల్లో రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడేమో పరామర్శల పేరుతో నాటకం ఆడుతున్నారనిమాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఆరోపించారు.తుఫాను వచ్చి పది రోజులు అయినాక పర్యటించి, కూటమి ప్రభుత్వం సహాయం చేయలేదని బురద చల్లే కార్యక్రమం మొదలుపెట్టారని విమర్శించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తమ పార్టీ తరపున ఆర్థిక సహాయం ప్రకటించగలిగారా అని ప్రశ్నించారు.

**కూటమికే క్రెడిట్:**
తుఫాను రావడానికి ముందే నారా లోకేశ్ ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులను సమన్వయం చేసి సహాయక చర్యలు తీసుకోవడం వల్లే నష్ట నివారణ సాధ్యమైందని, ఈ క్రెడిట్ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు.
ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యావసరాలు, రూ3,000 ఆర్థిక సాయం అందించింది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.
కూటమి ప్రభుత్వం ఈ 16 నెలల్లోనే 1,000 కోట్లతో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుందని తెలిపారు.
తుఫాను ప్రభావిత ప్రాంతాలలో నష్టపోయిన వారి వివరాలు సేకరించి ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి చూపగా, జగన్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పర్యటిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

# విక్టోరియస్ మోడల్ కారు లాంచింగ్...



మంగళగిరి నవంబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)
మంగళగిరి ఎన్నారై వద్ద జయలక్ష్మి మారుతి షోరూంలో బుధవారం మారుతీ కంపెనీ నూతనంగా విక్టోరియస్ మోడల్ కారును మార్కెట్లోకి విడుదల చేసింది. ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేమూరి బాలకృష్ణ హాజరై కారును మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మారుతి కంపెనీ నుంచి విక్టోరియస్ మోడల్ కారు లాంచ్ చేశారన్నారు. కారు ఫీచర్స్ టెక్నికల్గా అడ్వాన్స్ స్టేజిలో ఉన్నాయన్నారు. జాతీయ రహదారిపై వెళ్లేటప్పుడు లైన్ మారిన, అకస్మాత్తుగా మరొక వాహనం వచ్చిన డ్రైవర్ కు హెచ్చరికను చూపిస్తుందన్నారు. ఆటోమేటిక్గా బ్రేక్ అప్లై చేసే విధంగా మంచి ఫీచర్లు ఉన్నాయన్నారు. విక్టోరియస్ మోడల్ సక్సెస్ అవుతుందని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్డీబీ ఫైనాన్స్ ఏరియా మేనేజర్ కే సుధీర్ కుమార్, షోరూం మేనేజర్ ప్రతాపనేని శరత్, వర్క్ షాప్ మేనేజర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో వైభవంగా కార్తీక పౌర్ణమి

## - శివాలయాల్లో ప్రత్యేక పూజలు



**చిలకలూరిపేట నవంబర్ 5 లక్ష్యం న్యూస్**
కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని పురస్కరించుకుని చిలకలూరిపేట పట్టణంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హరి, హరులకు అత్యంత ప్రీతికరమైన ఈ మాసంలో వచ్చే పౌర్ణమి అత్యంత మహిమాన్వితమైనది అని వేద పండితులు, పురోహితులు పేర్కొన్నారు.

**తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ**
బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుంచే పట్టణంలోని దేవాలయాలకు తరలివచ్చారు. ముఖ్యంగా చిలకలూరిపేటలోని కళామందిర్ సెంటర్లో ఉన్న శివాలయము, చౌత్రా సెంటర్లో ఉన్న శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మహిళా భక్తుల దీపారాధన**
ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు విచ్చేసి ప్రత్యేక ప్రమిదల్లో దీపారాధన చేశారు. కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం వల్ల సకల పాపాలు తొలగి, శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

**దానాల గొప్పదనం వివరించిన పురోహితులు**
ఈ పర్వదినం సందర్భంగా మహిళలు తమ సౌభాగ్యం కోసం దానాలు చేయడం చాలా మంచిదని పురోహితులు తెలిపారు. పసుపు, కుంకుమ, పుష్పము, తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలను దానంగా ఇవ్వడం విశేష ఫలితాలను ఇస్తుందని వారు భక్తులకు తెలియజేశారు.



# కోర్టు తీర్పు ఉత్తరువులను చూడకుండానే

## వెనుదిరిగిన డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ






**యడ్లపాడు నవంబర్ 5 లక్ష్యం న్యూస్** :జిల్లా ఉప విద్యా శాఖ అధికారి సుభాని, మండల విద్యాశాఖ అధికారిఎం వి నాగరత్నం లూధరన్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అధికారులు అందజేసిన ఉపాధ్యాయుల రిలీవింగ్ ఆర్డర్ ఉత్తర్వును తీసుకోవడానికి హెచ్ఎం పద్మలత నిరాకరించారు. తమ పాఠశాల మూసివేతను నిలిపివేస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ ఉత్తర్వులు రావడానికి సమయం పడుతుందని, అప్పటివరకు రిలీవింగ్ ఉత్తర్వులు తీసుకోమని చెప్పారు. రిలీవింగ్ ఆర్డర్ ఉత్తర్వులను తీసుకోవడానికి హెచ్ఎం పద్మలత నిరాకరించడంతో కోర్టు తీర్పు ఉత్తరువు కాపీని చూడకుండా జిల్లా ఉప విద్యాశాఖ అధికారి సుభాని, మండల విద్యాశాఖ అధికారి ఎం వి నాగరత్నం వెళ్లిపోయారు. కాసేపటి తరువాత ఎంఈఓ స్కూలుకు వచ్చి నోటీసు బోర్డులో రిలీవింగ్ ఆర్డర్ ను అంటించడం పట్ల దీనిలో ఏదో మతలాబు ఉంది అని గ్రామ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రికార్డులు హ్యాండ్ ఓవర్ చెసుకోవాలని ఆర్జెడి ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రికార్డులను హ్యాండ్ ఓవర్ చేసుకోవడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారు అర్థం కావటం లేదని, నలుగురు పిల్లలు ఆరుగురు టీచర్లతో స్కూలును ఎందుకు నడుపుతున్నారు దీనిలోని గూడా అర్థం ఏమిటనేది గ్రామ ప్రజలుబహిరంగంగాచర్చించుకుంటున్నారు.

# మున్సిపాలిటీలో మేజర్ డ్రైన్లు క్లీనింగ్ ప్రాసెస్





## - పనులను పర్యవేక్షించిన నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)
ఇటీవల తుఫాను ప్రభావంతో నరసరావుపేట మున్సిపాలిటీలోని మేజర్ డ్రైన్లు చెత్తా చెదారంతో పూర్తిగా మునిగిపోయాయి. దీంతో డ్రైనేజీ నీటి ప్రవాహానికి తీవ్రమైన అడ్డంకి కలిగి, పట్టణ ప్రాంతాల్లో నీటముంద్రగా ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక శుద్దీకరణ డ్రైవ్‌ను చేపట్టింది. ఈ డ్రైవ్ కింద డ్రైన్లను (డ్రైన్లు) క్లీన్ చేయడానికి మున్సిపాలిటీ సిబ్బంది, మెషినరీతో కూడా మొత్తం పట్టణంలో విస్తృతంగా పనులు చేపట్టారు. చెత్తా, చెదారాన్ని తొలగించడంతో పాటు, డ్రైన్ల ప్రవాహాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలోని 10కి పైగా మేజర్ డ్రైన్ల శుభ్రీకరణ పూర్తయ్యిందని మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం తెలిపారు. బుధవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మేజర్ డ్రైన్ల శుద్దీకరణ పనులను స్వయంగా పర్యవేక్షించారు. పట్టణంలోని కీలక ప్రాంతాలైన సత్తెనపల్లి మెయిన్ బజార్, పల్నాడు బస్టాండ్ వద్ద డ్రైన్ల పరిశీలించిన ఎమ్మెల్యే, మున్సిపాలిటీ సిబ్బందిని ప్రశంసించారు. "తుఫాను పరిణామాలను త్వరగా పరిష్కరించడానికి అందరూ కలిసి పనిచేయాలని అన్నారు.

# దివ్యాంగులకు శుభవార్త ఉచితంగా త్రీవీలర్ మోటారు వాహనం

## ఈ నెల మూడో తారీకు నుంచి 25వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలి..



**బాపట్ల రూరల్ నవంబర్ 5( లక్ష్యం న్యూస్):**బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని పత్రికా సమావేశంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రివర్యులు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రాష్ట్రంలోని అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రోఫిట్ త్రీ వీలర్ మోటారు వాహనం అందజేస్తామని విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ నెల 25 లోపు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.'డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, రెగ్యులర్ డిగ్రీ, ఆపై ఉన్నతవిద్య చదువుతున్న విద్యార్థులు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవించేవారు ఆధారు రేషన్ కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం దివ్యాంగుల సదరుడ సర్టిఫికెట్ ఫోన్ నెంబర్, రెండు ఫోటోలు బోనఫై సర్టిఫికేట్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికేట్ 18 నుంచి 45 ఏళ్ల లోపు ఉండి... 70 శాతం అంగవైకల్యం ఉన్నవారు ఈ రాష్ట్రంలో మరియు బాపట్ల జిల్లా మరియు బాపట్ల నియోజవర్గంలో ఉన్న దివ్యాంగుల అన్నదమ్ములకు అక్క చెల్లెలికి అందరూ ఈ ఒక్క మోటార్ వాహనాలకి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో బొలిమేర జయప్రకాష్ పుల్లగా ఎలిశమ్మ పాల్గొన్నారు.

# రాజ్యాంగం దినోత్సవం,చెకుముకి పోటీలలో తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

## - మండల,నియోజకవర్గ స్థాయి పోటీలలో ప్రథమ స్థానం





**యడ్లపాడు నవంబర్ 5 లక్ష్యం న్యూస్**
మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ మరియు రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో తమ ప్రతిభతో సత్తా చాటారు.చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మండల స్థాయిలో మొదటి స్థానం సాధించారు. పదవ తరగతి విద్యార్థి కార్తీక్, తొమ్మిదో తరగతి విద్యార్థినులు లావణ్య లక్ష్మి, పి. నాగ వైష్ణవి సాయి చెకుముకి పోటీల్లో మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రసంగ పోటీల్లో విద్యార్థి వి. క్రాంతి కుమార్ మండల స్థాయిలో మొదటి స్థానాన్ని, నియోజకవర్గ స్థాయిలో మూడవ స్థానాన్ని సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చాడు.పల్నాడు జిల్లా స్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శిస్తారని ఉపాధ్యాయులు నమ్మకం వ్యక్తం చేశారు.విజేతలకు ప్రధానోపాధ్యాయులు ఏ.వి. నాయుడు, ఉపాధ్యాయులు కె. ఎలీషా, ఎం. రాజేశ్వరి,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం, 6-11-2025

# చిలకలూరిపేట - చీరాల నూతన హైవేపై ప్రమాదం

## – ఢీకొన్న రెండు కార్లు మహిళపరిస్థితివిషమం



**చిలకలూరిపేట నవంబర్ 5 లక్ష్యం న్యూస్** మండలం పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చీరాల నుండి వస్తున్న ఒక కారు, ఇంజనంపాడు వైపు నుంచి వస్తున్న మరొక కారు చీరాల–చిలకలూరిపేట నూతన జాతీయ రహదారి (హైవే) ఎక్కుతున్న క్రమంలో వేగంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఒక మహిళ అపస్మారక స్థితిలో ఉన్నట్లు సమాచారం.ప్రమాద తీవ్రత కారణంగా రెండు కార్లలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్ చేరుకుని ప్రమాద వివరాలు సేకరించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# మెంథా'లో అసమాన కృషి: కమిషనర్ వేణుబాబుకు అభినందనలు!

**మాచర్ల (లక్ష్యం న్యూస్)**



'మెంథా' తుఫాన్ సమయంలో అసమాన కృషి చేసి, ప్రాణ నష్టాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించిన మున్సిపల్ కమిషనర్ వేణుబాబును పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల ప్రత్యేకంగా అభినందించారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అభినందన సభలో... కమిషనర్ వేణు బాబుకు కలెక్టర్ కృత్తిక శుక్ల ఘనంగా సన్మానం చేసి, మెమోటోను అందజేశారు. కష్టకాలంలో ఆయన చూపిన అంకితభావం, సమయస్ఫూర్తిని కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు.

**సిబ్బంది ఘన సన్మానం:**

కలెక్టర్ కార్యాలయంలో సన్మానం అందుకున్న కమిషనర్ వేణుబాబును బుధవారం పురపాలక సంఘం కార్యాలయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఆయనను దుశ్శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ. సుభాని, ఇతర మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం రోగులను పట్టించుకోకుండా సీఎంఆర్ఎఫ్ నిలిపివేసింది.. మాజీ మంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట నవంబర్ 5 లక్ష్యం న్యూస్**

పురుషోత్తపట్నం కి చెందిన దేవిరెడ్డి హనుమంతరావుకు ముందస్తు చికిత్స కోసం సీఎం సహాయనిధి నుండి 3,50,000 రూపాయల ఎల్ ఓ సి ని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం రోగుల్ని పట్టించుకోకుండా, సీఎంఆర్ఎఫ్ ను నిలిపేసి పేద ప్రజల మరణానికి కారణం అయ్యింది, కానీ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఆలా జరగకూడదు అని సీఎంఆర్ఎఫ్ నిధుల్ని ప్రజలకు అందిస్తూ, వైద్యం చేయించుకోలేని వారికి ముందుగా ఎల్ ఓ సి ఇచ్చి వారి వైద్యానికి సహాయం చేసి కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుంటున్నది అని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, దేవిరెడ్డి లక్ష్మి నారాయణ, బైరా శ్రీనివాసరావు, తోట పద్మావతి, పోతుల బాలాజీ, తదితరుల పాల్గొన్నారు.ద

# అనారోగ్యంతో బాధపడుతున్న వారిని

## పరామర్శించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



**యడ్లపాడు నవంబర్ 5 లక్ష్యం న్యూస్**

మండలం లోని గణేషునివారిపాలెం, తుర్లపాడు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దోప్పలపూడి సాంబశివరావు, పావులూరి హనుమంతరావు, చింతల రంగారావు, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావువారి నివాసాలకు వెళ్లి వారిని పరామర్శించరు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, కామినేని సాయిబాబు, మద్దినీడీ శివరామకృష్ణ , దోప్పలపూడి చందు, పిన్నింటి రవీంద్ర, శ్రీనివాసరావు, పంగులూరి రత్తయ్య, నాగేశ్వరరావు, పావులురి నాగేశ్వరరావు, ఈదర శంకరరావు, నల్లపాటి మోహనరావు, యర్రమాసు శంకరరావు, సాంబశివరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజారమేష్ ని పరామర్శించిన

# ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.......



**చిలకలూరిపేట నవంబర్ 5 లక్ష్యం న్యూస్**

జనసేనపార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్ తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మరణించారు. నరసరావుపేట ఎంపీ, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు పండరీపురములో నివాసముంటున్నా రాజారమేష్ ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అథ్లెటిక్స్‌లో ఏపీ టిడబ్ల్యూ.ఆర్. స్కూల్ విద్యార్థుల మెరుపు ప్రదర్శన

**కారంపూడి, నవంబర్ 5,( లక్ష్యం న్యూస్)**

కారంపూడి మండలంలోని ఏపీ టిడబ్ల్యూ.ఆర్. స్కూల్ విద్యార్థినులు అథ్లెటిక్స్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చారు. ఎస్‌జీ ఎఫ్ఐ గేమ్స్‌లో అండర్%-%17 విభాగంలో పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

**అండర్–17 విభాగంలో సత్తా చాటిన విద్యార్థినులు**

నవంబర్ 4న జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 800 మీటర్ల విభాగంలో ఏపీ టిడబ్ల్యూ.ఆర్. స్కూల్ విద్యార్థినులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.1500 మీటర్ల రేసులో బి. పూజ (9వ తరగతి) రెండవ స్థానం సాధించగా,400 మీటర్ల విభాగంలో బి. దివ్య విశేష ప్రతిభ కనబర్చింది.లాంగ్ జంప్ విభాగంలో బి. స్వాతి మూడవ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైంది.

**స్కూల్‌కు గర్వకారణం అయిన విజయం**

ఈ ఘన విజయంతో పాఠశాల వాతావరణం ఆనందభరితంగా మారింది. విద్యార్థినుల ప్రతిభ పట్ల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి మాట్లాడుతూ,"విద్యార్థినులు కృషి, క్రమశిక్షణతో అద్భుత ఫలితాలు సాధించారు.జిల్లా స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన ఇవ్వగలరని నమ్మకం ఉంది" అని తెలిపారు.

**అభినందనల వర్షం**

విజేతలను పి.ఇ.టి. ప్రమీల, మెహరున్నిస సహా బోధనా సిబ్బంది అభినందించారు. విద్యార్థినులు కృషిని కొనసాగించి రాష్ట్ర స్థాయిలో కూడా మెరిసేలా శ్రమించాలని ఉపాధ్యాయులు సూచించారు.



# ఏపీటీఎఫ్ నూతనకార్యవర్గం ఎన్నిక

## - కారంపూడి మండలంలో ఘనంగా సమావేశం నిర్వహణ

**కారంపూడి, నవంబర్ 5 , (లక్ష్యం న్యూస్)**

మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీలో గల ఎంపీపీ పాఠశాల ఆవరణలో బుదవారం కారంపూడి మండల ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఏపీటీఎఫ్ అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు.నూతన కార్యవర్గం ఎన్నిక తదుపరి సమావేశంలో మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో .జి. భాస్కరరావు – మండల అధ్యక్షుడువి. వెంకటేశ్వర్లు నాయక్ – ప్రధాన కార్యదర్శిటి. వెంకటేశ్వరమ్మ – మహిళా కార్యదర్శి





యం.డి. షకీల్ అహ్మద్, షెక్ రబ్బానీ –ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు.ఎన్నికల ప్రక్రియను పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి. రవి కుమార్ ఎన్నికల అధికారిగా నిర్వహించారు.చురుకుగా సేవలందించాలన్న పిలుపు

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిలర్ ఐ. విజయలక్ష్మి నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించి, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో మండల కార్యకర్తలు కుటుంబరావు, జి. ఆంజనేయులు, బి. బాబు నాయక్, కె. పుల్లమ్మ, రవి కిరణ్, నాగేశ్వరరావు, మరియాదాసు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న సింగపూర్ కు ఉత్తమ ఉపాధ్యాయులు!

- డిసెంబర్ 5న మెగా పిటిఎంకు ఏర్పాట్లు చేయండి
- డిఇఓలు, ఎంఇఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే
- విద్యాశాఖపై రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

**మంగళగిరి నవంబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

అధునాతన విద్యావిధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈనెల 27వతేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈనెల 27నుంచి డిసెంబర్ 2వతేదీ వరకు వారంరోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్ లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి, అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనంచేసి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుకు మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా



స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వతేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్ ను డిజైన్ చేశాం, దీని పై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. డిఇఓ, ఎంఇఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి. ఈ–ఆఫీసును బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలి. లీప్ –1 గైడ్ లైన్స్ కు అనుగుణంగా ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నేషనల్ బెంచ్ మార్కుకు అనుగుణంగా పరక్, ఇతర విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా భవిత ఆటిజం సపోర్టు సెంటర్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీపై దృష్టిపెట్టాలి. ఇందుకోసం ఏర్పాటుచేసిన శాసనసభ్యుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పులకు ఎంపికకు అవసరమైన 8వతరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారికి ప్రోత్సాహం కల్పించాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు సూచించారు. అమరావతి లో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరులశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ప్రాంతం అభివృద్ధి చెందాలి, ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**- మొంథా తుఫాను తాకిడికి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే చెల్లించాలి**
**- రానున్న రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపొందాలి**
**-కోటప్పకొండ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో త్రికోటేశ్వర స్వామిని ప్రార్థించిన పల్నాడు జిల్లా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి**

**నరసరావుపేట నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**

పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమములో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వందలాదిమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులతో కలిసి పాల్గొన్నారు.గిరి ప్రదక్షిణ అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎంతో పవిత్రమైన కార్తీక పౌర్ణమి నాడు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరితో కలిసి దాదాపు 8 కిలోమీటర్లు ఉన్న ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి పూర్తిచేయడం జరిగిందనీ, ఈ సందర్భంగా నేను త్రికోటేశ్వర స్వామి కోరేది ఒకటే , ఈ నరసరావుపేట ప్రాంతం బాగా అభివృద్ధి చెందాలని ,ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, అదేవిధంగా రైతులకు మొంథా తుఫాను పెట్టిన ఇబ్బందులను గట్టెక్కించాలని,రైతులకు అండగా నిలబడాలని, గిట్టుబాటు ధర లేక పండించిన పంటను కొనేవాడు లేక రైతులు అవస్థలు పడుతున్నారని, మొంథా తుఫాను వల్ల ఈ రాష్ట్రంలో సుమారు 15 జిల్లాల్లో,



15 లక్షల ఎకరాల పంట భూమిని దెబ్బతిన్నదని, రైతుల పక్షాన నిలబడి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రైతులకు పంట నష్టపరిహారం ఇప్పించాలని చెప్పి భగవంతుని కోరుతున్నాను. ఇన్పుట్ సబ్సిడీ వెంటనే శాంక్షన్ చేయాలని కోరుకుంటూ, తిరిగి రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి పరిపాలన తిరిగి రావాలి, నరసరావుపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా మంచి రోజులు వస్తాయి, 18 నెలల కాలంలోనే ప్రభుత్వ వ్యతిరేకత వచ్చిందని, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ , రాబోయే రోజుల్లో మంచి పరిణామాలు జరిగి, జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని భగవంతుని ప్రార్థిస్తూ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

# సాగర్ క్యాంపు మత్యకారుల కాలనీ కి మహర్దశ



## - రూ.2.6 కోట్లతో నూతన రోడ్లకు శంకుస్థాపన

**విజయపురిసౌత్ : నవంబర్ 05 బుధవారం ( లక్ష్యం న్యూస్ )**

దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని స్థానిక సాగర్ క్యాంపు మత్యకారుల కాలనీ రోడ్లకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కృషితో మహర్దశ పట్టింది.ముళ్ళకంపలు,గోతులతో కూడిన ఈ గ్రావెల్ రహదారిని సీ సీ రోడ్డుగా నిర్మించేందుకు బుధవారం ప్రాజెక్ట్ అధికారులు,కూటమి నేతలు భూమి పూజ నిర్వహించారు.అనంతరం జల వనరుల శాఖ ఈ ఈ రమేష్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాలనీ లో రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చొరవతో రూ.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.ఇప్పటికే ఎయిర్ స్ట్రిప్,బయ్యారం రహదారి ని రూ. 2.4 కోట్లతో నిర్మించినట్లు పేర్కొన్నారు.సాగర్ క్యాంపు,డౌన్ మార్కెట్ లో సీసీ రోడ్లను రూ.2.6 కోట్లతో చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడిపూడి శ్రీనివాసరావు,డి ఈ మురళీధర్,ఏ ఈ సుధాకర్,మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,ఎరిపల్లి వెంకటేశ్వర్లు, సీహెచ్ అప్పలరాజు,గంటా ధనుంజయరావు, దేవుడు,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ లో భూ కబ్జాపై జిల్లా కలెక్టర్,యస్ పి స్పందించి ఫిర్యాదు దారులకు రక్షణ కల్పించాలి

- ప్రభుత్వ భూములు కాపాడాలంటూ వినుకొండ లో ధర్నా చేసిన వారిపై భూ కబ్జా దారులు హత్యకు కుట్ర
- జిల్లా కలెక్టర్, జిల్లా యస్ పి ముందస్తు చర్యలు తీసుకుని షెడ్యూల్ కులాలకు చెందిన వారికి రక్షణ కల్పించాలి
- 2.కోట్లు విలువ చేసే ప్రభుత్వభూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకుని ప్రభుత్వ చీఫ్ విప్ జీ వీ ఆంజనేయులు
- బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు

**నరసరావుపేట నవంబర్ 05 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా నరసరావుపేట బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బూదాల బాబురావు మాట్లాడుతూ వినుకొండ పట్టణం లో కోట్లాది రూపాయల భూమి కబ్జా చేశారు కాపాడండి అంటూ గత నెల 31వ తేదీ శుక్రవారం వినుకొండ క్రిస్టియన్ పాలెం కు చెందిన ప్రజలు స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూములు కాపాడాలంటూ వినుకొండ లో ధర్నా చేసిన వారిపై భూ కబ్జా దారులు హత్యకు కుట్ర చేశారని వారికి రక్షణ కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా యస్ పి ముందస్తు చర్యలు తీసుకుని షెడ్యూల్ కులాలకు చెందిన వారికి రక్షణ కల్పించాలని తెలిపారు. ఎన్నో ఏళ్ళు గా వినుకొండ క్రిస్టియన్ పాలెం ప్రాంతంలో సర్వే నెంబర్ 390 / 1ఏ1 నందు మహిళ ల కొరకు సామూహిక మరుగుదొడ్లు అప్పటి గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిందని ఆ మరుగుదొడ్లు కూల్చి వేసి అక్రమణ చేయడం తో అప్పటి మున్సిపల్ కమిషనర్ కేసు నమోదు చేసి పెన్సింగ్ వేశారని మరలా ఈ మధ్య కాలంలో ఆక్రమణ చేశారని ప్రభుత్వ అస్తి కాపాడి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారని తెలిపారు. వినుకొండ పట్టణం ప్రస్తుత 27 వ వార్డు క్రిస్టియన్ పాలెంలో సర్వే నెంబర్ 390/1ఏ 1లో ప్రభుత్వ భూమి గ్రామకంఠం ఈ భూమి విలువ బహిరంగ%బ% మార్కెట్ లో 10 కోట్లు ఉంటుంది జిల్లా కలెక్టర్ యస్ పి లు ప్రత్యేక ద్రుష్టి సారించి కాపాడాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాల క్రిందట క్రిస్టియన్ పాలెం, ఒబయ్య కాలనీ, ముస్లిం బిసి యస్ టి వర్గాల మహిళలతో పాటు వార్డు మహిళలు బహిర్భూమి అవసరాల నిమిత్తం కొరకు అప్పటి ప్రభుత్వ సహకారం తో మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు సామూహిక మరుగుదొడ్లని నిర్మించారని ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. ఐదు సంవత్సరాల క్రిందట అక్కడ నిర్మించిన సామూహిక మరుగుదొడ్లని అదే ప్రాంతంలో క్రిస్టియన్ పాలెం కు చెందిన కొందరి సమాధులను జె.సి.బి సహాయంతో పడగొట్టారని మేకా రాజగోపాల్ అనే రియల్టర్ ఈ ఆక్రమణ లకు వెన్ను దన్నుగా నిలిచి ఆక్రమణదారులతో కోట్ల రూపాయలకు ఒప్పందాలు చేసుకుని ఆక్రమణ చేశారని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటే ఆక్రమణలు పునరావృతం కావని తెలిపారు. అప్పట్లో స్థానికులు బియస్పి నాయకులతో కలిసి ఆందోళన లు చేయడం తో అప్పటి కమీషనర్ బి.శ్రీనివాసరావు ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 187/2019గా నమోదు జరిపించారని అప్పటి కమిషనర్ బి.శ్రీనివాస్ రావు ఈ భూమిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కట్టాలని ప్రపోజల్ చేశారని కూడా గుర్తు చేశారు. ఈ కేసు లో ఉన్న నిందితులు. అదే ఆక్రమణదారులు గత సెప్టెంబర్ నెలలో జె.సి.బిలు ట్రాక్టర్స్ తో మరలా భూ దురాక్రమణ చేశారని ఈ విషయం పై స్థానికులు ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులుకి కూడా తెలిపారని. ఆ భూమి క్రిస్టియన్ పాలెం వార్డు ప్రజలు



అవసరాలకుమాత్రమే ప్రజా ప్రయోజనార్ధం ఉపయోగిస్తానుని హామీ ఇచ్చారని, పల్నాడు జిల్లా కలెక్టర్ కు కూడా స్థానికులు ఫిర్యాదు చేశారని జిల్లా కలెక్టర్ విచారణ కు ఆదేశించారని, వినుకొండ కమిషనర్ ఇది ప్రభుత్వ భూమి అని ఆ ప్రాంతంలో బోర్డు ఏర్పాటు చేసి పత్రికా ప్రకటన విడుదల చేశారుని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆ స్థలం స్వాదినం చేసుకునేటప్పుడు పోలీస్ బందోబస్త్ ఇవ్వాలని వినుకొండ టౌన్ పోలీసు అధికారికి రెండు లేఖ లు జిల్లా యస్ పికి ఒక లేఖ పంపారని తమ సిబ్బంది పై కూడా ఆక్రమణ దారులు బెదిరిస్తున్నారు దాడి చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేశారని అయినప్పటికీ ఆక్రమణదారులు ఆ బోర్డును తొలగించి యదేచ్ఛగా ప్రభుత్వ భూమిలో పగలు, రాత్రి పనులు చేసుకుంటున్నారని స్థానిక ప్రజలు ఫిర్యాదు దారులు వారిని ప్రశ్నిస్తే చంపుతాం అని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారని మున్సిపల్ అధికారులను సిబ్బంది ని బెదిరిస్తున్న ప్రభుత్వ భూ ఆక్రమణ దారులు ఆక్రమణ లు వ్యతిరే కి స్తున్న వారిపై కుట్రలు చేయడం వారికి ఎంత పని అని ఏదైనా ఫిర్యాదు దారులకు మద్దతుదారులకు అపాయం జరిగితే ప్రభుత్వం భాద్యత వహించాలని డిమాండ్ చేశారు.

# జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు రెడీ




**విజయనగరం, నవంబర్ 5, (లక్ష్యం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విమానాశ్రయాల దిశగా అడుగులు పడుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం అయ్యాయి. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులను పరిశీలించి, ఉత్తరాంధ్రకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని తెలిపారు. 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ఎయిర్‌పోర్టుల దిశగా అడుగులుపడుతున్నాయి.. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం చేశారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ పనుల్ని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పరిశీలించారు, పనుల పురోగతిపై ఆరా తీశారు. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతుందన్నారు రామ్మోహన్ నాయుడు. ఈ విమానాశ్రయం పూర్తయితే, ఈ ప్రాంతంలో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ఇది ఒక ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ఒక పెద్ద సవాలుగా స్వీకరించారన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా, అనుకున్న సమయానికి విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. 2026 జూన్ నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారన్నారు.ఈ ఏడాది డిసెంబరు చివరి వారంలో లేదా వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో విమానాశ్రయంలో విమానం ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందన్నారు రామ్మోహన్‌నాయుడు. విమానాశ్రయం చుట్టూ ఐదు స్టార్ హోటళ్లు కూడా వస్తున్నాయని, దీనివల్ల స్థానికులకు వారి ప్రతిభకు తగిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. తద్వారా, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, విశాఖపట్నం కంటే ఇక్కడ ఎక్కువ విమానాలు నడిచేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్‌తో మాట్లాడామన్నారు. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ సదుపాయాలు కల్పిస్తామని, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంలో టాక్సీవే, రన్‌వేల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందన్నారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది అన్నారు.భోగాపురం విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఈ నెలలో విశాఖలో నిర్వహించబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ రంగానికి సంబంధించిన పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గతంలో కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు పునాది వేసిన ఈ విమానాశ్రయం చివరి దశకు రావడం చాలా సంతోషంగా ఉందని.. భోగాపురం విమానాశ్రయం ఈ ప్రాంత రూపురేఖలను మార్చివేసి, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ఆ తర్వాత, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన జీఎంఆర్, ఎల్‌అండ్‌టీ అధికారులతో ఒక సమీక్ష సమావేశం జరిగింది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి విమానాశ్రయానికి త్వరగా చేరుకోవడానికి అవసరమైన కొత్త రోడ్ల నిర్మాణం, ట్రంపెట్ బ్రిడ్జి వంటి వాటిపై అధికారులతో చర్చించారు. ఈ కొత్త రోడ్లు, బ్రిడ్జిలు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ప్రజలకు సౌకర్యంగా ఉంటాయని భావిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ తదితర కీలక సౌకర్యాలను పరిశీలించి, ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించేలా డిజైన్‌లో మార్పులపై సూచనలు ఇచ్చాను. ఉఓఖీ మరియు ఒడు సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించాలని ఆదేశించాను.ప్రాజెక్టు ఇప్పటివరకు 91.7% పూర్తయినందుకు సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థికాభివృద్ధికి, వాణిజ్యానికి, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మారనుంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేయడానికి కట్టుబడి ఉన్నాము' అంటూ కేంద్రమం?తరి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది

**విజయవాడ, నవంబర్ 5, (లక్ష్యం న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు. మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

### సేఫ్ జోన్ లో సీనియర్లు...

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు.

# రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు

## చిలకలూరిపేటలో కీలక మలుపు



**చిలకలూరిపేట నవంబర్ 5 లక్ష్యం న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా అవినీతిపై ఉక్కుపాదం మోపుతూ ఏసీబీఅధికారులు బృందాలుగా విడిపోయి రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మెరుపు దాడులు నిర్వహించారు. మొత్తం 120 నియోజకవర్గాల పరిధిలోని రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఈ దాడులు ఏకకాలంలో జరగడం సంచలనం కలిగించింది.అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆయా కార్యాలయాల్లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా భూ రిజిస్ట్రేషన్లు, ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించిన లావాదేవీలలో అక్రమాలు, అవినీతి జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరిగినట్టు తెలుస్తోంది.ఈ ఏకకాలం లో జరిగిన దాడులలో చిలకలూరిపేట రిజిస్ట్రార్ కార్యాలయం పరిస్థితి చర్చనీయాంశంగా మారింది. అధికారులు తనిఖీకి వచ్చే సమయానికి అక్కడి ఆఫీసులో ఎవరూ లేకపోవడం గమనార్హం. కీలక అధికారి సెలవు పెట్టి కార్యాలయంలో లేకుండా పోవడం వెనుక, సీబీఐ దాడుల గురించి ముందే సమాచారం తెలిసి, తప్పించుకోవడానికి సెలవు పెట్టారన్న అనుమానాలు లేకపోలేదు.ఈ దాడులలో పలు చోట్ల కీలక పత్రాలు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అవినీతికి పాల్పడిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంది.

# వాహనాలను అతివేగంగా నడప వద్దు..



వాహనదారులకు కరపత్రాల తో అవగాహన తెలియ చేస్తున్న ఎస్ ఐ రవీంద్ర.

కర్లపాలెం నవంబర్ 5 లక్ష్యం న్యూస్.

మోటారు వాహనాలను నడిపేవారు పరిమిత వేగంతో నడపాలని,ద్విచక్ర మోటార్ వాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కర్లపాలెం ఎస్సై రవీంద్ర చెప్పారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం కర్లపాలెం కూరగాయల మార్కెట్ వద్ద జాతీయ రహదారిపై ప్రజలకు అవగాహన కల్పించారు. రవీంద్ర మాట్లాడుతూ కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అవగాహన కల్పించారు. పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని చెప్పారు.కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రమాదాల పై ప్రజల గుసగుసలు.**

ఇది ఇలా ఉండగా గత రోజులలో కర్లపాలెం ప్రధాన కూడలి లో పలు వాహనాల ప్రమాదాలు జరిగాయి అని,ఎస్ ఐ రవీంద్ర చొరవ తీసుకొని ,సంబంధించిన అధికారులతో మాట్లాడి జాతీయ రహదారి అయిన కర్లపాలెం ఐ ల్యాండ్ కూడలి నాలుగు వైపులా రాకపోకలు ఉండటం తో వేగనియంత్రణ బ్రేకర్లను ,నెమ్మది గా వెళ్ళాలి అనే సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేస్తే కొంత మేర ప్రధాన కూడలి లో వాహనాలు నెమ్మది గా వెళ్ళటానికి అవకాశం ఉందని, ప్రమాదాలు చాలా వరకు నివారించ వచ్చు అని ప్రజలు కోరుతున్నారు.ప్రమాదాల నివారణ కు ఎంత వరకు ఏర్పాట్లు చేస్తారో వేచి చూడాలి మరి..

# తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్..

## ఐదుగురిపై కేసు నమోదు



సత్తెనపల్లి,నవంబర్ 5(లక్ష్యం న్యూస్): తప్పుడు పత్రాలతో స్థలం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఐదుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగమల్లేశ్వరరావు చెప్పారు.అమరావతి మండలం మునగోడు గ్రామానికి చెందిన ఉషారాణికి ఏడున్నర సెంట్ల స్థలం పెదకూరపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉంది. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ విధానంలో భాగంగా ఉషారాణికి చెందిన స్థలానికి సర్వే నంబర్లు మార్చి.. తప్పుడు పత్రాలు సృష్టించి మునగోడు గ్రామానికి చెందిన గలబా రాములు, రాఘవమ్మ, శ్రీనివాసరావు, గోవిందమ్మ, వెంకట్రావు సత్తెనపల్లిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో స్థానిక సబ్ రిజిస్ట్రార్ ఐదుగురిపై ఫిర్యాదు చేయడంతో వారిపై ఛీటింగ్ కేసు నమోదైంది.

# టీడీపీ సభ్యుని కుటుంబంకు ప్రమాద బీమా అందజేత.



బాధిత కుటుంబానికి చెక్ అందిస్తున్న తెదేపా నాయకులు.

**కర్లపాలెం నవంబర్ 5 లక్ష్యం న్యూస్.** కర్లపాలెం పంచాయతీలోని టీడీపీ పార్టీ కార్యకర్త కనమర్లపూడి అజయ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆదేశాలతో నామిని గా ఉన్న అతని తల్లికి 5 లక్షలు రూపాయిల చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మాట్లాడుతూ పార్టీకి వెన్నంటి ఉండి నడిచిన వారిని కష్టకాలంలో టీడీపీ పార్టీ ఆదుకొంటుందన్నారు. ప్రమాద భీమా మంజూరు చేసిన మంత్రి నారా లోకేష్, మంజూరు చేయించిన శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, కుమ్మరికుంట దాస్,బుల్లియ్య,పిట్ల వసంతరెడ్డి,కట్టా సుజాత,బొద్దుకురి విజయ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO